## బాబు ప్రమాణానికి రేవంత్ రెడ్డి రెడీ





TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

శుక్రవారం జూన్ 7,2024








సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం జూన్ 7,2024 పేజీలు :8 వెల :రూ 6/-


# క్యాబినెట్ కూర్పుపై ఉత్కంఠ

**9వ తేదీ సాయంత్రం 6 గంటలకు మోదీ ప్రమాణస్వీకారం!**

**నేడు ఎన్డీయే ఎంపీల భేటీ**

**తర్వాత రాష్ట్రపతికి మద్దతు లేఖల సమర్పణ**

**హెూం, ఆర్థిక, రక్షణ శాఖలు భాజపాకే!**

**3 బెర్తులు దక్కొచ్చంటున్న తెదేపా వర్గాలు**

**బిహార్‌కు ప్రత్యేక హెూదా కోరనున్న జేడీయూ?**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

ప్రధానమంత్రిగా మోదీ మూడోసారి ప్రమాణం చేసేందుకు అన్ని ఏర్పాట్లూ చకచకా జరుగుతున్నాయి. ఎన్డీయే తరఫున తాజా ఎన్నికల్లో గెలిచిన ఎంపీలంతా దిల్లీలో పాత పార్లమెంటు భవనంలోని సెంట్రల్‌హాల్‌లో శుక్రవారం ఉదయం సమావేశం కానున్నారు. మోదీ నాయకత్వానికి లాంఛనంగా ఆమోదముద్ర వేయనున్నారు. విస్తృత స్థాయిలో జరిగే ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు తెదేపా అధినేత చంద్రబాబునాయుడు గురువారం రాత్రే హస్తిన చేరుకున్నారు. ఎన్డీయే ఎంపీల భేటీలో 240 మంది భాజపా ఎంపీలతోపాటు తెదేపా, జేడీయూ, శివసేన, లోక్‌జన్‌శక్తి (రాంవిలాస్), ఎన్సీపీ, మిగతా 2 వ పేజీల

## రాష్ట్ర రహదారులకు ఇక మంచిరోజులు

**గతేడాది సీఆర్ఐఎఫ్ కింద రూ.850 కోట్ల కేటాయింపు**

**వచ్చే నెలలో పనుల ప్రారంభానికి సర్కారు కసరత్తు**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

రాష్ట్రంలోని పలు రహదారులకు మంచిరోజులు రానున్నాయి. సుమారు 436 కిలోమీటర్ల మేర రాష్ట్ర రహదారులను చక్కదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. టెండర్ల ప్రక్రియ పూర్తికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్(సీఆర్ఐఎఫ్) కింద కేంద్ర ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి రూ.850 కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో గతేడాది అసెంబ్లీ ఎన్నికల హడావుడి ఉండటంతో కేంద్రం నుంచి నిధులు వచ్చినా పనులు ఖరారు చేసేందుకు అవకాశం లేకపోయింది.

## 19 వేల మంది టీచర్లకు పదోన్నతులు!

**సీఎం ఆమోదానికి ప్రమోషన్లు, బదిలీల దస్త్రం**

**నేడో, రేపో షెడ్యూలు వెలువడే అవకాశం**


**అక్షర విజేత తెలంగాణ స్టేట్**



రాష్ట్రంలో ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల ప్రక్రియకు రంగం సిద్ధమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్దే విద్యాశాఖ ఉండటంతో.. ఆయన ఆమోదం కోసం దస్త్రం పంపారు. ఆయన పచ్చజెండా ఊపగానే షెడ్యూలు విడుదల కానుంది. ఈ నెల 12వ తేదీ నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండటంతో ఒకట్రెండు రోజుల్లోనే షెడ్యూలు విడుదల కావొచ్చని పాఠశాల విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. ప్రక్రియ పూర్తయితే మరో 19 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు దక్కుతాయని ఆ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. గత ఏడాది ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో పదోన్నతులు, బదిలీల ప్రక్రియ చేపట్టారు. పదోన్నతులకు టెట్‌లో ఉత్తీర్ణత తప్పనిసరని సెప్టెంబరు నెలాఖరులో హైకోర్టు తీర్పు ఇవ్వడంతో ఆ ప్రక్రియ ఆగిపోయింది. మిగతా 2 వ పేజీల

## మేడిగడ్డ బ్యారేజీలో మరో రెండు గేట్ల ఎత్తివేత

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**



కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన, దెబ్బతిన్న ఏడో బ్లాక్‌లో 16, 17 గేట్లను ఇంజినీరింగ్ అధికారులు గురువారం సాయంత్రం 100.50 మీటర్ల మేర (పూర్తిస్థాయిలో) పైకెత్తారు. బ్యారేజీలో మొత్తంగా 85 గేట్లు ఉన్నాయి. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇచ్చిన మధ్యంతర నివేదికలో గేట్లను పూర్తిస్థాయిలో ఎత్తాలని, సమస్య వస్తే తొలగించాలని సూచించింది. గత నెల 17న 15వ గేటును పైకెత్తగా.. మరుసటి రోజు 16వ గేటును ఎత్తడానికి ప్రయత్నించగా ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో అనువుగా ఉన్న గేట్లను ఎత్తుతూ..సమస్యలున్న వాటిని కటింగ్ ద్వారా తొలగించే పనులు చేస్తున్నారు. మరోవైపు మిగతా 2 వ పేజీల

# కేంద్ర మంత్రివర్గంలోకి తెదేపా

**నేడు పూర్తి స్థాయి చర్చలు**

**కనీసం 2.. గరిష్ఠంగా 4 పదవులు**

**రామ్మోహన్‌నాయుడికి మెరుగైన అవకాశాలు**

**ఎస్సీల నుంచి గెలిచిన ముగ్గురిలో ఒకరికి ఛాన్స్!**

**జనసేనకు అవకాశం వస్తే బాలశౌరికి చోటు**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

తెలుగుదేశం కేంద్ర మంత్రివర్గంలో చేరనుంది. కనీసం రెండు నుంచి గరిష్ఠంగా నాలుగు స్థానాలు తెదేపా సభ్యులకు లభించే అవకాశముందని పార్టీ వర్గాల కథనం. తాజా లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీయేలో.. భాజపా తరువాత తెదేపాకే అత్యధికంగా 16 స్థానాలు లభించాయి. దిల్లీలో బుధవారం జరిగిన ఎన్డీయే భేటీకి హాజరైన తెదేపా అధ్యక్షుడు చంద్రబాబును కేంద్ర మంత్రివర్గంలో తెదేపా కూడా భాగస్వామి కావాలని ప్రధాని మోదీ ఆహ్వానించగా.. అప్పటికప్పుడే అంగీకరించినట్లు సమాచారం. రెండు క్యాబినెట్ మంత్రి పదవులు, మరో రెండు సహాయ మంత్రి పదవులు లభించే వీలుందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఎన్డీయే నేతలతో కలిసి రాష్ట్రపతితో భేటీ అయ్యేందుకు గురువారం రాత్రి దిల్లీకి వెళ్లిన చంద్రబాబు.. మంత్రి పదవులు, శాఖల గురించి శు క్రవారం భాజపా అగ్రనేతలతో చర్చించనున్నారు. ఈ నెల 9న మోదీతోపాటే తెదేపా సభ్యులు కూడా ప్రమాణస్వీకారం చేసే అవకాశముంది.

**బీసీల నుంచి కింజరాపు వారసుడి పేరు!**

తెదేపా నుంచి లోక్‌సభకు గెలుపొందిన వారిలో బలహీనవర్గాలకు చెందిన వారు అత్యధికంగా ఆరుగురున్నారు. వీరిలో వరుసగా మూడో మిగతా 2 వ పేజీల

# మంత్రివర్గంలోకి లోకేశ్..



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

సుదీర్ఘ పాదయాత్ర చేసి ఎన్డీయే విజయంలో కీలక భూమిక పోషించిన లోకేశ్ ఒక సందర్భంలో.. ఎన్నికల్లో గెలిచాక మంత్రివర్గంలో చేరడం కన్నా పార్టీపరంగా బాధ్యతలుతీసుకుంటానని ప్రకటించారు. తాజాగా ఓట్ల లెక్కింపు ముగిశాక విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా శిరసావహిస్తాన న్నారు. .తాజాగా పార్టీ అధినేత చంద్రబాబు స్పష్టత ఇచ్చినట్లు సమాచారం. మంత్రి వర్గంలోకి తీసుకోవాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. గతంలో ఐటీ, పంచాయతీ రాజ్‌శాఖల మంత్రిగా లోకేశ్ బాధ్యతలు నిర్వహించారు. విశాఖ, మంగళగిరి, విజయవాడ కేంద్రాలుగా ఐటీ కంపెనీలు తీసుకురా వడంలో... నరేగా, తదితర శాఖల నిధులతో గ్రామాల్లో పాతిక వేల కిలోమీటం ర్లకుపైగా పొడవైన అంతర్గత రహదా రుల నిర్మాణంలో క్రియాశీల కంగా వ్యవహరించారు. ఈసారి ప్రభుత్వంలో మరింత కీలక భూమిక పోషించే అవకాశముంది.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్చ



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి వివిధ సంఘాల ప్రతినిధులు, త్రిసభ్య కమిటీ సభ్యులు గురువారం విన్నవించారు. ఈమేరకు సీఎస్, సీఎం కార్యాలయం ప్రధాన కార్యదర్శితో చర్చించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులు డాక్టర్ చిన్నారెడ్డి, ఆచార్య కోదండరాం, టీజీవో కేంద్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీవో కేంద్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కలిశారు. అంతకుముందు త్రిసభ్య కమిటీ సభ్యులతో టీజీవో, టీఎన్జీవో నేతలు నాంపల్లిలోని తెలంగాణ జన సమితి కార్యాలయంలో సమావేశమై చర్చించారు. త్వరలో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ ఉంటుందని త్రిసభ్య కమిటీ సభ్యులు తెలిపారు.ఆ తర్వాత వారంతా సీఎస్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా పెండింగ్ డీఏల మంజూరు, ఆరోగ్య కార్డులు, 317 జీవో సమస్యలు, సీపీఎస్ రద్దు, ఆంధ్రలో పనిచేస్తున్న 144 మంది తెలంగాణ ఉద్యోగులను వెనక్కి తేవడం, గచ్చిబౌలి ఇళ్ల స్థలాలు బీటీఎన్జీవో సొసైటీకి ఇప్పించడం, ఉద్యోగుల పెండింగ్ బిల్లుల మంజూరు, రాష్ట్ర స్థాయిలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాల ఏర్పాటు తదితరాలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అక్షర విజేత NEWS

SUBSCRIBE ENABLE NOTIFICATION



అక్షర విజేత
శుక్రవారం జూన్ 7,2024

# క్యాబినెట్ కూర్పుపై ఉత్కంఠ

అక్షర విజేత తెలంగాణ స్టేట్
మొదటి పేజీ తరువాయి

ఆదివారం సాయంత్రం 6గంటలకు మోదీ తన మంత్రివర్గ సభ్యులతో సహా ప్రమాణం చేసే అవకాశముంది.

మంత్రి పదవుల కేటాయింపు ఎలా?

రాజ్యాంగ నిబంధనల ప్రకారం లోక్‌సభ సంఖ్యాబలంలో 15% వరకు మంత్రివర్గంలో సభ్యులు ఉండొచ్చు. అంటే– ప్రస్తుతం 81 మందిని అమాత్యులుగా తీసుకోవచ్చు. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం భాజపాకు సొంతంగా లేదు. కాబట్టి గత రెండు దఫాలతో పోలిస్తే మిత్రపక్షాలకు ఈసారి ప్రాధాన్యం పెరిగే అవకాశాలున్నాయి. మిత్రపక్షాల సంఖ్యాబలం ఆధారంగా ప్రధానమంత్రి వాటికి మంత్రి పదవులు కేటాయిస్తారా? లేదంటే మరేదైనా కొత్త ఫార్ములా అనుసరిస్తారా? అన్నదానిపై ఉత్కంఠ నెలకొంది. గత రెండు పర్యాయాలు మిత్రపక్షాలకు పౌర విమానయానం, ఉక్కు, ఆహారశుద్ధి, భారీ పరిశ్రమల వంటి శాఖలనే భాజపా కేటాయించింది. గతంలో సంకీర్ణ ప్రభుత్వాల సమయంలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, రైల్వే, టెలికాం, వాణిజ్యం, నౌకాయానం వంటి కీలక శాఖలను మిత్రపక్షాలకు ఇచ్చిన సందర్భాలున్నాయి. మరోవైపు టాప్–4గా చెప్పుకొనే హోం, ఆర్థికం, రక్షణ, విదేశీ వ్యవహారాల శాఖలను భాజపా తన వద్దే ఉంచుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుత మంత్రివర్గంలోని 22 మంది సార్వత్రిక సమరంలో ఓడిపోయారు. ఎన్నికలకు ముందే 10 మంది మంత్రులు వివిధ రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఈ నేపథ్యంలో ఈసారి కేంద్రమంత్రివర్గం కొత్తవారితో సరికొత్త రూపు సంతరించుకొనే అవకాశముంది. శివసేన (శిందే వర్గం) తరఫున తన కుమారుడు, మూడుసార్లు ఎంపీ శ్రీకాంత్ శిందేను కాకుండా ఇతర సీనియర్ ఎంపీలను మంత్రి పదవుల కోసం పరిగణనలోకి తీసుకోవాలని మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ శిందే భాజపాకు సూచించినట్లు సమాచారం.

రాష్ట్ర ప్రయోజనాలకే చంద్రబాబు పెద్దపీట

ప్రస్తుతం ఎన్డీయేలో భాజపా తర్వాత అత్యధిక సంఖ్యలో ఎంపీలున్నది తెదేపాకే. ఆ పార్టీ సభ్యులకు మంత్రివర్గంలో సముచిత స్థానం దక్కుతుందనే అంచనాలున్నాయి. అయితే చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంటారని తెదేపా వర్గాలు గుర్తుచేస్తున్నాయి. మంత్రి పదవుల కేటాయింపు విషయాన్ని మోదీ నిర్ణయానికే వదిలిపెట్టి.. భవిష్యత్తులో రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఆయన ఒత్తిడి తెచ్చేందుకు ఆస్కారం అధికంగా ఉందని



పేర్కొంటున్నాయి. గతంలో తెదేపా వాజ్‌పేయీ ప్రభుత్వంలో చేరకుండా స్పీకర్ పదవికే పరిమితమైన విషయాన్నీ గుర్తుచేస్తున్నాయి. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలకు ప్రాధాన్యమివ్వడం 2014–18 మధ్య మోదీ చూశారని, ఎన్డీయే నుంచి బయటికొచ్చిన తర్వాత కూడా భాజపా నేతలు ఆ విషయాన్ని పలు సందర్భాల్లో గుర్తుచేసుకున్నారని తెదేపా నాయకులు చెబుతున్నారు. చంద్రబాబు మరోసారి అదే పంథాను అనుసరించే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ఈసారి ఆయన అమరావతి, పోలవరం నిర్మాణంతోపాటు రాష్ట్రానికి మౌలిక వసతులు, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం ఒత్తిడి చేయడానికి వెనుకాడబోరని వివరిస్తున్నారు. అందుకే మంత్రి పదవుల కోసం తన అమ్ములపొదిలోని అస్త్రాలను వృథా చేసుకోరని చెబుతున్నారు. తెదేపాకున్న సంఖ్యాబలాన్ని బట్టి మూడు దాకా మంత్రి పదవులు రావొచ్చని అంచనా వేస్తున్నారు. మరోవైపు– బిహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని భాజపాను జేడీయూ డిమాండ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

భాజపా అగ్రనేతల భేటీ

అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితర భాజపా అగ్రనేతలు దిల్లీలో గురువారం తమ పార్టీ అధ్యక్షుడు జె.పి.నడ్డా ఇంట్లో సమావేశమయ్యారు. మిత్రపక్షాలకు కేంద్ర మంత్రి పదవుల పంపకంపై సమాలోచనలు జరిపారు. స్వపక్షంలో ఎవరెవరిని కేబినెట్‌లోకి తీసుకోవాలన్నదానిపై చర్చించారు. బి.ఎల్.సంతోష్, సురేష్ సోని, అరుణ్‌కుమార్, దత్తాత్రేయ హొసబళె తదితర నేతలూ ఇందులో పాల్గొన్నారు.

మోదీ ప్రమాణ స్వీకారానికి విచ్చేయనున్న వివిధ దేశాల అధినేతలు!

మోదీ ప్రమాణస్వీకార వేడుకకు పలు దేశాల అధినేతలు హాజరుకానున్నారు. బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులు, భూటాన్, నేపాల్, మారిషస్, సీషెల్స్‌ల పాలకులు ఆదివారం జరగనున్న ఈ కార్యక్రమానికి తరలివచ్చే అవకాశముందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘె ఇప్పటికే తమ రాకను ఖరారు చేసినట్లు పేర్కొన్నాయి.

# కేంద్ర మంత్రివర్గంలోకి తెదేపా

అక్షర విజేత తెలంగాణ స్టేట్
మొదటి పేజీ తరువాయి

బీసీల నుంచి కింజరాపు వారసుడి పేరు!

తెదేపా నుంచి లోక్‌సభకు గెలుపొందిన వారిలో బలహీనవర్గాలకు చెందిన వారు అత్యధికంగా ఆరుగురున్నారు. వీరిలో వరుసగా మూడోసారి గెలుపొందిన శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్‌నాయుడి పేరు మంత్రి పదవికి ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన తండ్రి దివంగత ఎర్రన్నాయుడు కేంద్ర మంత్రిగా పనిచేశారు. చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు. ఆయన మరణం తరువాత రామ్మోహన్ నాయుడు రాజకీయ రంగప్రవేశం చేశారు. ఆయన బాబాయి అచ్చెన్నాయుడు, మామ బండారు సత్యనారాయణమూర్తి, బావ ఆదిరెడ్డి వాసు తాజా ఎన్నికల్లో శాసనసభకు ఎన్నికయ్యారు. హిందూపురం నుంచి రెండోసారి గెలిచిన పార్థసారథి సీనియర్ అయినప్పటికీ రామ్మోహన్‌నాయుడి వైపే మొగ్గు కనిపిస్తోంది.

ప్రసాదరావుకే కాస్త మొగ్గు

ఎస్సీ వర్గం నుంచి తెదేపా ఎంపీలుగా గెలిచిన ముగ్గురూ తొలిసారి ఎన్నికైనవారే. వీరిలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ చంద్రబాబుకు సన్నిహితుడు, లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన దివంగత బాలయోగి కుమారుడు. కిందటి ఎన్నికల్లో ఓడిపోయిన హరీష్... ఈసారి విజయం సాధించారు. మిగిలిన ఇద్దరు పదవీవిరమణ చేసిన ఐపీఎస్ అధికారి కృష్ణప్రసాద్ (బాపట్ల), విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి ప్రసాదరావు (చిత్తూరు). వివిధ సమీకరణాలతోపాటు రాయలసీమ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రసాదరావు వైపు కొంత మొగ్గు ఉండొచ్చన్న భావన పార్టీ వర్గాల్లో ఉంది.

రెండు ప్రధాన వర్గాల నుంచి నలుగురి పోటీ

మిగిలిన రెండు ప్రధాన వర్గాల్లో గుంటూరు, నరసరావు పేటల నుంచి గెలుపొందిన పెమ్మసాని చంద్రశేఖర్, లావు శ్రీకృష్ణదేవరాయలు నుంచి ఒకరు, నెల్లూరు, నంద్యాలల నుంచి విజయం సాధించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బైరెడ్డి శబరిల నుంచి మరొకరిని పరిశీలించే అవకాశముందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. నాలుగు మంత్రి పదవులు కాకున్నా.. డిప్యూటీ స్పీకర్ వంటి పదవి తీసుకోవాల్సి వచ్చినా సమీకరణాలు కొంత మారతాయి.

జనసేన, భాజపాల నుంచి..

ఎన్డీయేలో భాగస్వామిగా ఉన్న జనసేన నుంచి ఇద్దరు లోక్‌సభ సభ్యులుగా గెలిచారు. వారిలో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి సీనియర్. మూడోసారి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జనసేనకు అవకాశమిస్తే సహజంగానే బాలశౌరి పేరు పరిశీలనకు వస్తుంది. భాజపా నుంచి ముగ్గురు గెలుపొందగా వీరిలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలైన కేంద్ర మాజీ మంత్రి, గతంలో లోక్‌సభకు రెండుసార్లు ఎన్నికైన పురందేశ్వరి (రాజమహేంద్రవరం), రెండుసార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించిన సీఎం రమేష్ (అనకాపల్లి) పేర్లు పరిశీలనలో ఉంటాయి.

# బాబు ప్రమాణానికి రేవంత్ రెడ్డి రెడీ !

అక్షర విజేత తెలంగాణ స్టేట్
మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి ని బాబు టీడీపీలో టాప్ లీడర్ గా మార్చారు టీడీపీలోనే రేవంత్ రెడ్డి ఎదిగారు. చంద్రబాబు ఆయనను ఎంతో ఆదరించారు. అతి తక్కువ కాలంలో రేవంత్ రెడ్డిని చాలా కీలకమైన స్థానానికి బాబు చేర్చారు. బాబుకు ప్రతిభావంతులు అంటే ఇష్టం. అలాంటి వారిని ఆయన ప్రోత్సహిస్తారు. అలా రేవంత్ రెడ్డి ని బాబు టీడీపీలో టాప్ లీడర్ గా మార్చారు. అనేక ఇతర కారణాల వల్ల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరినా బాబు అంటే అదే ప్రేమాభిమానాలు ఆయనకు ఉన్నాయి. రేవంత్ రెడ్డి తన మనసులో బాబును గురువుగానే భావిస్తారు. ఇక రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో కూడా అనతికాలంలో ఎదిగి ముఖ్యమంత్రి అయ్యారు. డిసెంబర్ లో సీఎం అయిన రేవంత్ రెడ్డి ఏపీకి ఇటీవలే వచ్చారు. ఆయన అనధికార పర్యటనగా తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చి వెళ్లారు. ! అయితే రేవంత్ రెడ్డి అధికారిక పర్యటన ఏపీలో షురూ అయింది. ఈ నెల 12న టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా హాజరవుతున్నారు. ఏపీలో టీడీపీ కూటమి విజయం సాధించడంతో రేవంత్ రెడ్డి ఇప్పటికే ఫోన్ చేసి చంద్రబాబుని అభినందించారు. బాబు కూడా ఆయనకు తన ప్రమాణ స్వీకారానికి రమ్మని ఆహ్వానించారు. తొందరలో అధికారిక ఆహ్వానం పంపుతామని కూడా చెప్పినట్లుగా భోగట్టా. ఇదిలా ఉండగా ఈ ఫోన్ సంభాషణలో రేవంత్ రెడ్డి ఏపీ తెలంగాణా రాష్ట్ర సమస్యలను పరిష్కరించుకోవడానికి కూడా ప్రయత్నం చేయాలని బాబుని కోరినట్లుగా చెబుతున్నారు. మొత్తం మీద చూస్తే గురు శిష్యులు ఇద్దరూ చాలా కాలానికి ఒకే వేదిక మీద కనిపించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఇక చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇతర కేంద్ర మంత్రులు ఇతర రాష్ట్రాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరవుతున్నట్లుగా భోగట్టా. అయితే కాంగ్రెస్ నుంచి పెద్దలు హాజరు కారు అని అంటున్నారు. కానీ అదే పార్టీ నుంచి రేవంత్ రెడ్డి హాజరు కావడమే ఒక స్పెషాలిటీగా ఉంటుందని అంటున్నారు.

# రాష్ట్ర రహదారులకు ఇక మంచిరోజులు

అక్షర విజేత తెలంగాణ స్టేట్
మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని పలు రహదారులకు మంచిరోజులు రానున్నాయి. సుమారు 436 కిలోమీటర్ల మేర రాష్ట్ర రహదారులను చక్కదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. టెండర్ల ప్రక్రియ పూర్తికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్(సీఆర్ఐఎఫ్) కింద కేంద్ర ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి రూ.850 కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో గతేడాది అసెంబ్లీ ఎన్నికల హడావుడి ఉండటంతో కేంద్రం నుంచి నిధులు వచ్చినా పనులు ఖరారు చేసేందుకు అవకాశం లేకపోయింది. అయితే, అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉంచారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన కొద్దిరోజులకే లోక్‌సభ ఎన్నికల క్రతువు మొదలు కావడంతో పనుల టెండర్ల ప్రక్రియ పూర్తికి కోడ్ అడ్డంకిగా మారింది. లోక్‌సభ ఎన్నికలు పూర్తి కావడంతో టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు తాజాగా స్పష్టం చేశారు. నిధులను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి జిల్లాకు సగటున రూ.20 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు కేటాయించింది. ఈ నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులు యోచిస్తున్నారు. ఇప్పటికే దాఖలైన టెండర్లను ఖరారు చేసి.. గుత్తేదారులతో ఒప్పందం చేసుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. వచ్చే నెల మొదటి వారంలో పనులు ప్రారంభించాలని నిర్ణయించారు.

పెట్రోలియం వాటా నిధులు

దేశంలో పెట్రోలు, డీజిల్ విక్రయాలపై వచ్చే పన్నుల్లో కొంత మొత్తాన్ని రాష్ట్రాల్లో రహదారుల అభివృద్ధికి సీఆర్ఐఎఫ్ కింద నిధులు కేటాయించాలని కేంద్రం 2000లో నిర్ణయించింది. కొన్ని నిధులను రాష్ట్రాల్లోని జాతీయ రహదారుల అభివృద్ధికి, మరికొన్నింటిని రాష్ట్ర రహదారుల అభివృద్ధికి కేటాయిస్తుంది. గడిచిన నాలుగేళ్లతో పోలిస్తే గతేడాది తెలంగాణకు కేంద్రం భారీగా రూ.850 కోట్ల నిధులు కేటాయించింది. ఈ పథకం అమలులోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రానికి ఇంత పెద్దమొత్తంలో నిధులివ్వడం ఇదే తొలిసారని అధికారులు చెబుతున్నారు.

# 19 వేల మంది టీచర్లకు పదోన్నతులు!

అక్షర విజేత తెలంగాణ స్టేట్
మొదటి పేజీ తరువాయి

ఇక మల్టీ జోన్–2(హైదరాబాద్)లో కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో గెజిటెడ్ హెచ్ఎంల బదిలీలు, పదోన్నతులు పూర్తయ్యాయి. 147 మందికి పదోన్నతులు దక్కాయి. స్థానిక సంస్థల(జడ్పీ ఉన్నత) పాఠశాలల జీహెచ్ఎంల బదిలీలు ముగిశాయి. మిగిలినవారివి ఆగిపోయాయి.

రెండు రకాల షెడ్యూళ్లు..

గతేడాది ఎక్కడ ప్రక్రియ ఆగిపోయిందో అక్కడి నుంచే మళ్లీ మొదలు కానుంది. మల్టీ జోన్–1లో కొంత ప్రక్రియ పూర్తయినందువల్ల దానికి ఒక షెడ్యూలు, మల్టీ జోన్–2కు మరో షెడ్యూలు జారీ కానున్నాయి. మల్టీ జోన్–1లో స్కూల్ అసిస్టెంట్ పదోన్నతుల నుంచి ప్రక్రియ ప్రారంభమవుతుంది. మల్టీ జోన్–2కు మరో షెడ్యూలు రానుంది.

పదోన్నతులిలా..

భాషా పండితుల పోస్టుల అప్‌గ్రేడేషన్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ గత మార్చిలో తీర్పు వెలువరించింది. ఎస్ఏ భాషా




పండితుల పోస్టులకు భాషా పండితులు అర్హులని, ఎస్జీటీలు అర్హులు కారని పేర్కొంది. దాంతో 8,630 మంది భాషా పండితులకు, 1,819 మంది పీఈటీలకు.. మొత్తం 10,449 మందికి ఎస్ఏలుగా పదోన్నతులు దక్కనున్నాయి.
మల్టీ జోన్–2లో 778 మంది గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అవుతారు.
రెండు మల్టీ జోన్లలో కలిపి 2,400 మంది ఎస్జీటీలు ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు కానున్నారు.
రాష్ట్రంలో 6 వేలమంది ఎస్జీటీలు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందనున్నారు.

# మేడిగడ్డ బ్యారేజీలో మరో రెండు గేట్ల ఎత్తివేత

అక్షర విజేత తెలంగాణ స్టేట్
మొదటి పేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన, దెబ్బతిన్న ఏడో బ్లాక్‌లో 16, 17 గేట్లను ఇంజినీరింగ్ అధికారులు గురువారం సాయంత్రం 100.50 మీటర్ల మేర (పూర్తిస్థాయిలో) పైకెత్తారు. బ్యారేజీలో మొత్తంగా 85 గేట్లు ఉన్నాయి. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇచ్చిన మధ్యంతర నివేదికలో గేట్లను పూర్తిస్థాయిలో ఎత్తాలని, సమస్య వస్తే తొలగించాలని సూచించింది. గత



నెల 17న 15వ గేటును పైకెత్తగా.. మరుసటి రోజు 16వ గేటును ఎత్తడానికి ప్రయత్నించగా ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో అనువుగా ఉన్న గేట్లను ఎత్తుతూ..సమస్యలున్న వాటిని కటింగ్ ద్వారా తొలగించే పనులు చేస్తున్నారు. మరోవైపు 20వ గేట్ కటింగ్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మొత్తం ఐదు గేట్లను తొలగించాల్సి ఉంది. ఎన్డీఎస్ఏ సిఫారసుల మేరకు దిల్లీకి చెందిన సెంట్రల్ సాయిల్ మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్(సీఎస్ఎమ్ఆర్ఎస్)కు చెందిన హరిదేవ్ నిపుణుల బృందం రెండోరోజు పరీక్షలను కొనసాగించింది.





అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
శుక్రవారం జూన్ 7,2024
హైదరాబాద్

## రాష్ట్ర సాధస్సు ను జయప్రదం చేయండి



అక్షర విజేత కృష్ణ
కృష్ణ మండలకేంద్రంలో గుడెబాల్లూరు గ్రామంలో జూన్10 న ఉపాదిహామీ రాష్ట్ర సదస్సును జయప్రదం చేద్దామని హైద్రాబాద్ లో జరుగు ఉపాధి హామీ రక్షణ కోసం జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఉపాధి కులీలకు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొళ్ళ దేవప్పా పిలుపు నిచ్చారు గూడెబల్లూర్ గ్రామంలో ఉపాధి పనిప్రదేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సదస్సు కరపత్రం విడుదల చేశారు. జూన్ 10 న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరుగు రాష్ట్ర సదస్సు కు రాష్ట్ర మంత్రి శ్రీమతి సీతక్క , వ్యవసాయ కార్మిక సంఘం. అఖిలా భారత కార్యదర్శి వెంకట్ గారు, రాష్ట్ర అధ్యాక్ష కార్యదర్శులు పాల్గొంటారు.ఇట్టి సదస్సులో ఉపాధి రక్షణ కోసం రానున్న కాలం లో కేంద్రప్రభుత్వం ఒత్తిడి తెచ్చే కార్యక్రమాలు రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. మండలం లోని ఉపాధి కులీలు అధిక సంఖ్యలోపాల్గొని జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమం లో గుంజుతాయప్ప బాదర్ మారెప్ప పల్లె పార్వతమ్మ కొంకాల్ రేణుక బోల్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## గుప్త నిధుల పేరిట దోక్ర.. ముగ్గురి అరెస్ట్




అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
గుప్త నిదులు, చేతబడి, మంత్రాల పేరిట గ్రామస్తులను మోసగిస్తున్న ముగ్గురిని సిర్పూర్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఎస్ఐ ధీకొండ రమేష్ వివరాల ప్రకారం. కౌటాలకు చెందిన మీసాల బాపురావు తాను గుప్త నిదులు వెలికి తీస్థానని పలువురిని నమ్మించి డబ్బులు తీసుకున్నాడు. తవ్వకాలలో దిరికినవి నకిలి బంగారం అని తెలిసి బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## పురందరీశ్వరిని కలిసిన సిర్పూర్ ఎమ్మెల్యే



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
రాజమండ్రి నుండి భాజపా ఎంపీగా గెలిచిన దగ్గుబాటి పురంధేశ్వరిని సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు అభినందించారు. గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ లోని వారి నివాసంలో పురందరీశ్వరిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు

## గద్వాల జిల్లా కలెక్టర్ తో అభివృద్ధి పైన సమీక్షించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ



అక్షర విజేత గద్వాల బ్యూరో:
గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల నియోజకవర్గం లోని అభివృద్ధి కార్యక్రమాల పైన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ,తో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను పైన చర్చించడం జరిగినది.త్వరలోనే పాఠశాలలో పున ప్రారంభ కావడం జరుగుతుంది. కావున పాఠశాలలోని చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు.అదేవిధంగా రాబోయే వర్షాకాలం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని గ్రామాలలో సరైన రోడ్డు లేకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. కాబట్టి మట్టి రోడ్డును కొరకు అనుమతులు వేయాలని కోరారు. అదేవిధంగా గ్రామాల అభివృద్ధి కొరకు నిధులను విడుదల చేయాలని ప్రభుత్వం ద్వారా మాట్లాడి వెంటనే గ్రామీణ ప్రాంతాలలోని అభివృద్ధి కొరకు నిధులను విడుదల చేసే విధంగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో కేసీఆర్.నాయకత్వంలో గద్వాల నియోజకవర్గంలో ప్రత్యేక నిధులతో చేపట్టిన వివిధ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు పూర్తి అయ్యే విధంగా ప్రత్యేక నిధులు విడుదల చేసి త్వరగా పనులు పూర్తి చేయాలి ప్రజల్లోకి ఉపయోగకరమైన వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.అదేవిధంగా గద్వాల నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా పూర్తి అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.

## బీజేపీ ఎంపీలకు సన్మానం అందెల శ్రీరాములు యాదవ్

### ఈటల రాజేందర్, డీకే అరుణ ను వారి నివాసాల్లో కలిసిన మహేశ్వరం నేతలు





అక్షర విజేత మహేశ్వరం
బీజేపీ ఎంపీ అభ్యర్థులుగా విజయదుంధిబి మోగించిన జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను ఘనంగా సన్మానించారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 8 ఎంపీ సీట్లు కైవసం చేసుకోవటం.. ప్రధాని నరేంద్ర మోడీజీ పనితననికి నిదర్శనమన్నారు అందెల. బీఆర్ఎస్ పతనం, కాంగ్రెస్ దిగజారుడు, ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయటంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలం కావడంతో ప్రజలకు ఆయా పార్టీలపై పూర్తి నమ్మకం పోయిందన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ అవతరిస్తుందన్నారు. ముచ్చటగా మూడోసారి కేంద్రంలో ప్రధానిగా నరేంద్ర మోడీ, అధికారం చేపట్టనున్నారని శ్రీరాములు యాదవ్ తెలిపారు.ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు పున్న భిక్షపతి, జంగారెడ్డి, ఢిల్లీ వెంకటేష్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేవరకొండలో రాత్రి కురిసిన వర్షానికి వీధులన్నీ చెరువులయ్యాయి.





అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండలో రాత్రి కురిసిన వర్షానికి 20వ వార్డు నందు వీధులన్నీ జలమయ్య అయ్యాయి ఈ విషయంపై గత 15 సంవత్సరాలుగా అధికారులు చూడడం తప్ప ఎలాంటి పనులు చేయకుండా ఉండడంతో వారి యొక్క నిర్లక్ష్యం వల్ల రాత్రికి కురిసిన వర్షానికి 20 వార్డులోని రాపోలు మోహన్ నివాసంలోనికి పక్కనే ఉన్న మోరిలో నుంచి బురద నీరు ప్రతిసారి ఇంట్లో రావడం జరుగుతుంది. బాధితుడు ఈ విషయాన్ని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా ఈ విషయంపై అధికారులు ఎన్నిసార్లు చెప్పినా కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు రాత్రి కురిసిన 2 గంటల వర్షానికి రోడ్లు కొట్టుకపోవడం బురద మట్టి రావడం జరిగింది. తక్షణమే అధికారులు ఈ విషయంపై స్పందించి సమస్యని పరిష్కరించాలని బాధితులు కోరుతున్నాడు.

## బడిబాట కార్యక్రమం పై మెప్మా ఆర్పీల తో అవగాహన కార్యక్రమం



అక్షర విజేత మందమర్రి
మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన ఈరోజు బడిబాట కార్యక్రమం పై మెప్మా ఆర్ పి ల తో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కలిగే ప్రయోజనాల గురించి తల్లిదండ్రులకు వివరించి వారి పిల్లలను ప్రభుత్వ స్కూల్లో చేర్చే విధంగా కృషి చేయాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ విద్యానగర్ పాఠశాల హెచ్ఎం నీలోఫర్ కు ఏకరూప దుస్తులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ సిబ్బంది రిసర్చ్ పర్సన్ సదయ్య మరియు మెప్మా ఇన్చార్జి టిఎంసి, మెప్మా అర్పీ లు పాల్గొనడం జరిగింది తో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోజువారి ప్రణాళిక వివరించడం జరిగింది.ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కలిగే ప్రయోజనాల గురించి తల్లిదండ్రులకు వివరించి వారి పిల్లలను ప్రభుత్వ స్కూల్లో చేర్చే విధంగా కృషి చేయాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ విద్యానగర్ పాఠశాల హెచ్ఎం నీలోఫర్ కు ఏకరూప దుస్తులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ సిబ్బంది రిసర్చ్ పర్సన్ సదయ్య మరియు మెప్మా ఇన్చార్జి టిఎంసి, మెప్మా అర్పీ లు పాల్గొనడం జరిగింది

## రైల్వే గేట్ మూసి ఉన్నప్పుడు దాటే ప్రయత్నం చేయరాదు

### గేటు వేసే ముందు బజర్ ప్రారంభం కాగానే ఆగిపోవాలి

### ఆర్ పి ఎఫ్ సిఐ రాజేంద్రప్రసాద్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
రైల్వే గేటు మూసి ఉన్నప్పుడు వాహనదారులు, ప్రయాణికులు దాటే ప్రయత్నం చేరదని ఆర్పిఎఫ్ సిఐ రాజేంద్రప్రసాద్ గురువారం అంతర్జాతీయ లెవెల్ క్రాసింగ్ అవగాహన దినోత్సవం సందర్భంగా ఆర్ పి ఎఫ్ వికారాబాద్ పట్టణంలోని వివిధ రైల్వే గేట్ల వద్ద ఆర్ పి ఎఫ్ సి ఐ రాజేంద్రప్రసాద్, ఆర్ పి ఎఫ్, జి ఆర్ పి సిబ్బందితో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్పిఎఫ్ సిఐ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ,రైల్వే గేటు మూసి ఉన్నప్పుడు గేటు బూమ్ కింద నుండి దూరిపోయే ద్విచక్ర వాహన చోదకులు వెళ్లరాదని అన్నారు. రైల్వే గేటు మూసివేస్తున్న క్రమంలో త్వరగా దాటలనుకునే వారు ప్రమాదాల బారిన పడుతున్నారు.గతంలో రైల్వే గేట్ ద్వంసం చేసి కేసుల పాలైన వారు కూడా ఉన్నారనీ తెలియజేశారు. గేటు వేసే ముందు బజర్ ప్రారంభం కాగానే వాహనదారులు ఆగి పోవాలనీ అన్నారు.రైలు వెళ్లిపోయినప్పటికి సాంకేతికత వల్ల 30 నుండి 40 సెకండ్ల వరకు గేటు తీసే అవకాశం ఉండదు కాబట్టి రైలు వెళ్ళిపోగానే గేట్ తీసే వరకు హారన్లు కొడుతూ శబ్ద కాలుష్యానికి పాటు పడరాదని వాహనదారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ పై విషయాలను గ్రహించి రైల్వే సిబ్బందికి సహకరించాలని అన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం.....



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయ సేవాధికారి ఎం.వి రమేష్ అన్నారుగురువారం రోజున జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు తేదీ 8 న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా పెండింగ్ కేసులు ఉన్నట్లయితే రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని ఇది సులువైన మార్గమని ఆయన అన్నారు. కక్షిదారులు అధిక సంఖ్యలో వచ్చి తమ పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ అథారిటీ సెక్రటరీ యువరాజ్ ఉన్నారు

## ఘనంగా పుట్టినరోజు దినోత్సవ వేడుకలు .....







అక్షర విజేత, మరికల్/ ధన్వాడ

నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సూర్య చంద్ర ఫౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి 47 వ జన్మదిన శుభ సందర్భంగా మరికల్ మండల కేంద్రంలోని గల 9 అంగన్వాడి కేంద్రాలలోని విద్యార్థులకు పలకలు, బలపాలు, పెన్నులు, స్వీట్స్, పండ్లు పంపించేయడం జరిగినది. అలాగే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలేమోని రామకృష్ణ ,పి రాఘవేంద్ర, జంగిడి శ్రీనివాసులు, జంగిడి రవికుమార్, రఘుపతి రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటెకొండ ఆంజనేయులు, జంగిడి రవి, పోలేముని రాజశేఖర్, బొంత రామకృష్ణ, అంజప్ప, బోయ కన్నా, బోయ వెంకటేష్, మైనార్టీ సెల్ నాయకులు హనీఫ్, సద్దాం, గెస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి నల్లా కనెక్షన్ సర్వేను వారం రోజుల్లోపు పూర్తి చేయాలి: కలెక్టర్





అక్షర విజేత, మరికల్/ధన్వాడ:

నారాయణపేట జిల్లా : మిషన్ భగీరథ పథకానికి సంబంధించి ఇంటింటి నల్లా కనెక్షన్ సర్వేను మిషన్ భగీరథ మొబైల్ యాప్ ద్వారా వారం రోజుల్లోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ భగీరథ ఏంట్రా ఈఈ, జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవోలు ఎంపీలు, మిషన్ భగీరథ ఇంజనీర్ల తో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్ని నివాసాలకు మిషన్ భగీరథ కొళాయి కనెక్షన్లు ఉన్నాయో ? ఇంకా ఎవరికైనా కొళాయి కనెక్షన్ ఇవ్వాల్సి ఉందా ? కొత్తగా ఇళ్ళు కట్టుకునే వాళ్లకు ఇవ్వాల్సిన కనెక్షన్లు ఎన్ని ఉన్నాయని వివరాలతో కూడిన పూర్తి సమాచారంపై జిల్లావ్యాప్తంగా సర్వే చేపట్టాలని సూచించారు. ఈ సర్వే ను మొక్కుబడిగా చేయకుండా ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి యజమాని, కుటుంబ సభ్యుల తో పాటు అదార్ నెంబర్, కులం, మహిళా,పురుషుల వివరాలు, అలాగే మిషన్ భగీరథ నీటి సరఫరా కి సంబంధించిన ఫోటోలను యాప్ లో పొందుపరచాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని ఇంటింటి సర్వేను వారం రోజుల్లోపు పూర్తిచేసే విధంగా ప్రణాళికను రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ మిషన్ భగీరథ సర్వేకు నలుగురు మాస్టర్ ట్రైనర్లు అందుబాటులో ఉంటారని, మిషన్ భగీరథ ఇంజనీర్లు కూడా సర్వే సమయంలో అందుబాటులో ఉండాలన్నారు.జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని ఇంటింటి సర్వేను వారం రోజుల్లోపు పూర్తిచేసే విధంగా ప్రణాళికను రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ మిషన్ భగీరథ సర్వేకు నలుగురు మాస్టర్ ట్రైనర్లు అందుబాటులో ఉంటారని, మిషన్ భగీరథ ఇంజనీర్లు కూడా సర్వే సమయంలో అందుబాటులో ఉండాలన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు, ఇంచార్జీ జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, అన్ని మండలాల ఎంపిడిఓ లు, ఎంపీఓ లు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి,లేనిపక్షంలో రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తాం

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**

**రెబ్బెన మండల ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం**



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ హెచ్చరించారు గురువారం రోజున కొమరం భీం జిల్లా రెబ్బెన మండలం ఎంపీడీవో కార్యాలయంలో సూపర్డెంట్ వాసు గారికి పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని కోరుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారుగా ఆరు నెలల నుంచి వేతనాలు లేక కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు ముఖ్యంగా రెబ్బెన మండలంలో సంవత్సర కాలం నుంచి కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ కష్టమై అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలోఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు రాష్ట్రంలో 2023 జులై, ఆగస్టులో కార్మికుల వేతనాలు ఇతట సమస్యలు పరిష్కారం కోసం 34 రోజులపాటు నిరవధిక సమ్మె చేయడం జరిగిందని,రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాలన్నింటిని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నాడు సమ్మె విరమించడం జరిగిందని,కానీ సమస్యలు పరిష్కరించడం లేదని అన్నారు కార్మికులందరికీ జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు కారొబార్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని పి ఆర్ సి ప్రకారం మినిమం బేసిక్ ప్రకారం రూ.19000 వేతనాలు చెల్లించాలని ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ. 15,600 పంపు ఆపరేటర్లు ఎలక్ట్రిషన్లు డ్రైవర్లుకారోబార్లు,బిల్ కలెక్టర్లకురూ 19500 ఇవ్వాలని,జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పాత కేటగిరీలు అన్నింటిని యధావిధిగా అమలు చేయాలని,ప్రమాదంలో మరణించి కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,సహజ మరణానికి కూడా ఐదు లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని,కార్మికులందరికీ ఈఎస్ఐ పిఎఫ్ వారాంతపు పండుగ జాతీయ ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా గ్రామపంచాయతీ అవసర ప్రాతిపాదికన కార్మికులను నియమించుకోవాలని ట్రాక్టర్ డ్రైవర్ అందరికీ పంచాయతీ ద్వారానే డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలని,సంవత్సరానికి మూడు జాతుల యూనిఫామ్,సరిపడా చెప్పులు సబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో రెబ్బెన మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గోగర్ల శంకర్ కార్యదర్శి దుర్గం వెంకటేష్ కార్మికులు అన్నాజీ శంకర్ సంతోష్ రమేష్ వెంకటేష్ కిరణ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల సంఖ్యను పెంచేందుకే బడిబాట



అక్షరవిజేత,టేక్మాల్:

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని జెడ్ పి హెచ్ ఎస్ హెచ్ఎం రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం టేక్మాల్ మండల కేంద్రంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కుమ్మరి భాలమని ఆద్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే నాణ్యమైన విద్యతో పాటు యూనిఫామ్స్ పుస్తకాలు ప్రభుత్వం అందజేస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఆధునిక పద్ధతుల ద్వారా అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో విద్యాబోధన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సుజాత ఉపాధ్యాయులు దుర్గమ్మ అమీరుద్దీన్ నరేందర్ ఫరీదా రాణి తదితరులు ఉన్నారు.

## గుప్తనిధి పేరిట ఓ వ్యక్తికి రూ. 80 వేల టోకరా




అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

గుప్త నిధుల పేరిట మోసగిస్తున్న ముఠా అరెస్ట్ మంత్రాలు చేతబడులు చేస్తామని ఇంకా గుప్త నిధులు వెలికి తీస్తామని నమ్మిస్తూ మోసం చేస్తున్న ముఠాను సిర్పూర్ టి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు గురువారం సిర్పూర్ టీ ఎస్సై దికొండ రమేష్ వివరాలను వెల్లడించారు మీ మామ ఇంట్లో గుప్తనిధి ఉందని నమ్మించి ఓ వ్యక్తికి రూ.80 వేలు టోకరా వేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది దానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి కౌటాల మండలానికి చెందిన మీసాల బాపురావుతనకు దేవార వస్తుందని ఎవరికైన ఆరోగ్యం బాగాలేకపోతే భూత వైద్యం,చేసి నయం చేయడంతో పాటు క్షుద్రపూజలు చేసి గుప్తనిధుల త్రవ్వకాలు చేస్తానని కౌటాల మండలానికి చెందిన జోజప్పకు రోడ్డుపై కలసి బాపురావు పరిచయం చేసుకున్నాడు సీర్పూర్ టీ డౌనల్ ఏరియాలోని మీ మామ ఇంట్లో గుప్తనిధి ఉందని జోజాప్పకు మాయ మాటలు చెప్పి బాపురావు నమ్మించాడు అతని మాటలు నమ్మిన జొజప్ప మామ ఇంట్లో ఉన్న నిధిని త్రవ్వటకు ఒప్పుకున్నాడు. నిధిని బయటకు తీయాలంటే పూజలు చేయాలని దానికి సంబందించిన పూజ సామాగ్రి కోనుగోలు చేయడానికి రూ. 80 వేలు కావాలనగా జోజప్పా 80 వేలు ఇచ్చాడు. డిసెంబర్ 4 2023న రాత్రి 8:30 గంటల ప్రాంతంలో బాపురావుతో పాటు చింతకుంట గ్రామానికి చెందిన మరో ఇద్దరు లవుడ్యా శ్రీధర్. అజ్మీర ప్రసాద్ ఇంటికి వచ్చి రాత్రి 11 గంటల సమయంలో పూజ మొదలుపెట్టి త్రవ్వుతున్న క్రమంలో తనను బయట ఉండమని చెప్పారు. తర్వాత కాసేపటి మళ్లీ నన్ను లోపలకు పిలిచి తవ్వుతుండగా మట్టి నుంచి బట్టతో కట్టిన మూట ఒకటి బయట పడింది అందులో నిధి ఉన్నదని. దానిని ఎవరు చూడకూడదని.. విప్పకూడదని. విప్పి చూస్తే చనిపోతారని తనతో చేప్పి వాళ్ళు అక్కడి నుండి వెళ్లి పోతారు. రెండు నెలల తర్వాత బాపూరావు చింతకుంట గ్రామంలోని ఓ మహిళ ఇంటికి వైద్యం చేయడానికి వచ్చాడు మీ ఇంట్లో గుప్తనిధి ఉందని వారిని సైతం నమ్మించిన బాపూరావు. లవుడ్యా శ్రీధర్. అజ్మీర ప్రసాద్ కలసి మహిళ ఇంట్లో పూజలు చేసి తవ్వకాలు మొదలు పెట్టి అందరిని కాసేపు బయట ఉండమని చెప్పి తనవెంట తెచ్చిన నకిలీ బంగారు బిస్కెట్ ను ఒక గంజులో పెట్టి బట్టకట్టి మట్టిలో పూడ్చిపెట్టి తర్వాత వారిని లోపలకు పిలిచి మళ్లీ తవ్వి మట్టిలో నుండి బట్టకట్టిన గంజు బయట తీసి అర కేజీల బంగారు బిస్కెట్ ను బంగారు బిస్కెట్ గా నమ్మించిండు.బాపురావు తనకు 80 వేలు ఇవ్వాలని జోజప్పా అడుగగా నేను డబ్బులు ఇచ్చేంత వరకు నాకు త్రవ్వకాలలో దొరికిన బంగారు బిస్కెట్ ను నీవద్ద ఉంచుకో అని ఇవ్వగా జొజప్ప బంగారు చిస్కెట్ ను తీసుకొని పరిక్షించగా ఆది నకిలీ బంగారు బిస్కెట్ అని తేలింది. దీంతో జోజప్ప సిర్పూర్ టీ పోలిస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా విషయం బయటకు రావడంతో సిర్పూర్ టీ పోలీసులు ముఠాను పట్టుకొని రిమాండ్ కు తరలించారు

గుప్తనిధుల పేరుతో మళ్లీ ఎవరైనా వచ్చి నమ్మించినా జనం మోసపోవద్దని సిర్పూర్ టి ఎస్సై దీకొండ రమేష్ ప్రజలకు సుచించారు అలాంటి ముఠా గ్రామంలో ఎక్కడైనా తిరిగినట్టు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు


## జూన్ 8 నుండి సదరం క్యాంపు కొరకు స్లాట్ బుక్

## జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

జిల్లా వికలాంగులకు సదరం క్యాంపుకు సంబంధించి జూన్ 8 (శనివారం) ఉదయం 11.00 గంటల నుండి మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంపులు జూన్ 11,13,21, 27, 29 తేదీల్లో తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే క్యాంపులకు స్లాట్ బుక్ చేసుకున్న అంగవైకల్యం , బుద్ధి మాంధ్యత, చెవుడు మూగ గల దరఖాస్తుదారులు హాజరుకావాలని అదేవిధంగా 10, 11,18,26 తేదీల్లో వికారాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో నిర్వహించే క్యాంపులకు అంగ వైకల్యం, అంధులు హాజరుకావాలని ఆయన తెలిపారు. సదరం సర్టిఫికెట్ ఇంతకు క్రితం పొంది సర్టి ఫికేట్ కాల పరిమితి అయి పోయిన వారితోపాటు, కొత్తగా స్లాట్ బుక్ చేసుకున్న వారు హాజరు కావాలన్నారు. ప్రస్తుతం 590 స్లాట్స్ అందు బాటులో ఉన్నాయని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.




## జీలుగ విత్తనాలు పంపిణీ



అక్షర విజేత, మాక్లూర్ : రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న జీలుగ విత్తనాలను వ్యవసాయ శాఖ అధికారిని పద్మ, స్థానిక సొసైటీ చైర్మన్ అశోక్ లు కలిసి మండల కేంద్రంలో ఉన్న కార్యాలయంలో రైతులకు గురువారం అందజేశారు. మాక్లూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉన్న అన్ని గ్రామాలలో వీటిని అందించే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ అందిస్తున్న సబ్సిడీ ప్రోత్సహకాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ధర్మ సమాజ్ సూచించిన వాటిని ప్రతిపాదించాలి






అక్షర విజేత, మోర్తాడ్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న నూతన చిహ్నంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి ఉద్యమాల్ని ప్రపంచ దేశాలకు తెలియజేసిన ఉస్మానియా యూనివర్సిటీనీ పొందుపరచాలని ధర్మ సమాజ్ మోర్తాడ్ మండల పార్టీ నాయకులు గురువారం మోర్తాడ్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోర్తాడ్ ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఉమేష్ మహారాజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ చిహ్నంపై ప్రస్తుతం ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని మారుస్తూ, ఆ స్థానంలో కొత్త చిహ్నం తీసుకురావాలని ప్రకటించడాన్ని మేమూ స్వాగతిస్తున్నామన్నారు. వివిధ పార్టీల, సంస్థల నుండి కూడా ప్రతిపాదనలు తమ ప్రభుత్వం స్వీకరిస్తుందని తెలుసుకున్నామని, అందులో భాగంగానే ధర్మ సమాజ్ పార్టీ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి ఒక చిహ్నాన్ని ప్రతిపాదిస్తున్నామన్నారు. మేము ప్రతిపాదిస్తున్న ఈ చిహ్నంలోని గొప్పతనం ఏమిటంటే ప్రపంచంలోనే ప్రసిద్ధి గాంచిన ఉస్మానియా యూనివర్సిటీని, దాని నుండి గౌరవ డాక్టరేట్ తీసుకున్న భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ ని ఈ చిహ్నంలో ఉంచామన్నారు. ఇది మన తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ ఎంతో గంభీరమైన విషయమని, అగ్రవర్ణ భూస్వామ్య పాలకవర్గంపై అణగారిన వర్గాల రాజ్యం కోసం, హక్కుల కోసం యుద్ధం చేసిన పండగ సాయన్న, సర్దార్ సర్వాయి పాపన్న, సమ్మక్క సారలక్కల చిత్రాలను తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదిత చిహ్నంలో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రతిపాదిత చిహ్నంలో ఉంచిన ఈ ఆరు చిత్రాలు సమాజంలో సమానత్వ భావనని, పీడిత వర్గాల యోధుల పోరాట స్ఫూర్తి కనిపిస్తుంది, భావి తరాల తెలంగాణ ప్రజలకు స్ఫూర్తి అవుతుంది. తెలంగాణ వైభవోపేతమైన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అవుతుంది. కాబట్టి ఈ చిహ్నాన్ని తమ ముందు (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు) ధర్మ సమాజ్ పార్టీగా మేము ప్రతిపాదిస్తున్నాం. తప్పకుండా దీనిని ఆమోదించి మీకు ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలపట్ల సమానత్వ భావన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూరు రాజు, రాజేశ్వర్, రాము, సాగర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా బగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో హెూమం ప్రత్యేక పూజలు! పబ్బ అంజయ్య రమాదేవి జ్ఞాపకార్థం!

### పబ్బ రమేష్ గుప్తా పబ్బమహేష్ గుప్తా ఆధ్వర్యంలో అన్నదానం.!!





అక్షర విజేత ,శివంపేట. శివంపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మితమైన అత్యంత శక్తివంతమైన పీఠంలో ఒకటైన భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో అమావాస్య సందర్భంగా భగలాముఖి అమ్మవారి ఉపాసకులు శాస్త్రులవెంకటేశ్వర శర్మ ఆదేశానుసారం మేరకు. సంతోష్ శర్మ ఆధ్వర్యంలో భగలానికి ట్రస్ట్ సభ్యుల సహకారంతో భగలాముఖిఅమ్మవారికి అభిషేకం హెూమం, ప్రత్యేక పూజలు జరిగాయి. అమావాస్య కావడంతో ఉదయం నుండి భక్తులతో ప్రాంగణమంతా కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు పబ్బా అంజయ్య రమాదేవి జ్ఞాపకార్థం వారి కుమారులు పబ్బ రమేష్ గుప్తా సరూప రాణిపుణ్య దంపతులు మరియు మనుమడు పబ్బ మహేష్ గుప్త స్వాతి పుణ్య దంపతులు వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భగలాముఖిట్రస్ట్ సభ్యులు, మరియు స్థానిక మాజీసర్పంచ్ పత్రాలశ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేశ్వర్, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు ముద్ద గల లక్ష్మి నరసయ్య, వంజరి కొండలు, ముదగల రాజు, దొడ్ల అశోక్, ఖదీర్, డ్రైవర్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలలో ఫీజుల నియంత్రణ చట్టంను అమలు చేయాలి



అక్షర విజేత, మోర్తాడ్ : కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ పెంట అజయ్ పటేల్ డిమాండ్ చేశారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో, బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో గల ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలను, ప్రైవేటు పాఠశాలలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్య సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలలో ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల పేరుతో ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని,అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్య సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలలో ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల పేరుతో ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా అనుమతులు లేకుండా నడుపుతున్న  పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలి, పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఆయన అన్నారు. డొనేషన్లు వసూలు చేస్తున్న ఇంజనీరింగ్ కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయలని, అన్ని ప్రభుత్వ బడులను మన ఊరు-మనబడి పథకం కింద చేర్చాలని, బీసీ గురుకులాలకు, హాస్టళ్లకు సొంత (పక్క) భవనాలు నిర్మించాలని, గురుకులాలలో వృత్తి విద్య కోర్సులు వెంటనే ప్రారంభించాలి, బీసీ వసతి గృహ ప్రవేశాలకు ఆన్లైన్ పద్ధతిని రద్దు చేయాలని కోరారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలను ప్రస్తుతం ధరలకు అనుకూలంగా పెంచాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి వికాస్, గరిగే కోటేశ్వర్, కాల్వ కిషన్, రాజు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి వికాస్, గరిగే కోటేశ్వర్, కాల్వ కిషన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో డబ్బులు పంచి గెలిచింది ఎంపీ అరవింద్ యే

### -డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఎన్నికల్లో డబ్బులు పంచి, మతం పేరుతో ఓట్లు అడిగి గెలిచింది ఎంపీ అరవింద్ యే నని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. నగరంలోని కాంగ్రెస్ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ ఎంపీ అరవింద్ బుధవారం కాంగ్రెస్ పార్టీ, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిపై చేసిన అసత్యపు ఆరోపణలు అహంకారపు వాక్యాలను, గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మతం పేరుతో ఓట్లు అడిగిందని అరవింద్ ఆరోపిస్తున్నారని, కానీ ఏ పార్టీ మతం పేరిట ఓట్లు అడిగిందో అరవిందు గుర్తుంచుకోవాలని, బిజెపి నాయకులే మతం పేరుతో, దేవుని పేరుతో ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగారని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ప్రతి గ్రామంలో ఐకెపి ఆర్పీల ద్వారా మహిళలకు 300 రూపాయలు అరవింద్ ఎన్నికల్లో పంచాడని, దానిని కాంగ్రెస్ పార్టీ నాయకులు వీడియోలు తీయడం జరిగిందని త్వరలోనే ఎన్నికల కమిషన్ కు దీనిపై ఫిర్యాదు చేస్తామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఎన్నికల్లో పైసలు పంచిన అరవింద్, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో పైసలు పంచిందని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. విలేకరుల సమావేశంలో పిచ్చికుక్కల అరవింద్ మాట్లాడుతున్నాడని, అరవింద్ కు ధైర్యం ఉంటే డబ్బులు పంచిన విషయంలో గానీ, అభివృద్ధి విషయంలో గాని, మతం పేరుతో ఓట్లు అడిగిన విషయంలో గానీ చర్చకు రావాలని, చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని ఎంపీ అరవింద్ కు సవాల్ విసిరారు. ఒక వినతి పత్రంతో పార్లమెంటు అభివృద్ధి కొరకు నిధులు తీసుకువస్తానని చెప్తున్న అరవింద్, గడిచిన ఐదు సంవత్సరాలలో ఎక్కడ గడ్డి పీకాడో చెప్పాలని, మామిడిపల్లి వద్ద ఇంకా పూర్తికాని రైల్వే బ్రిడ్జి, మాధవ్ నగర్ వద్ద పూర్తికాని బ్రిడ్జి ఎందుకు పూర్తి చేయలేదని, నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక్క కొత్త రైల్వే బ్రిడ్జిని కూడా తీసుకురాని దద్దమ్మ అరవింద్ అని అన్నారు. కానీ సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ జిల్లాలో మెడికల్ కాలేజీని నిర్మించారాని, అలి సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వేలాది ఎకరాలకు నీరు అందించారని, జిల్లా అభివృద్ధిలో సుదర్శన్ రెడ్డి పాత్ర ఎంతో ఉందని, జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేసిన వ్యక్తి సుదర్శన్ రెడ్డి అని అన్నారు. నిజామాబాద్ లో బిజెపి, బీఆర్ఎస్ పొత్తులుగా మారడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు తక్కువ వచ్చాయని, దానిని మేము అంగీకరిస్తున్నామని అన్నారు. కానీ ఎన్నికలకు రెండు నెలల ముందే ఓడిపోతానని అనుకున్న అరవింద్ అదృష్టవశాత్తు గెలిచి ఏం మాట్లాడాలో తెలియక ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని, ఖబర్దార్ అరవింద్ ఇంకోసారి కాంగ్రెస్ పార్టీ పై గాని, సుదర్శన్ రెడ్డి పై గాని అహంకారపు మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరు కూడా అవినీతికి పాల్పడలేదని సుదర్శన్ రెడ్డి, మధు యాష్కి గౌడ్, జీవన్ రెడ్డి, షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్, భూపతి రెడ్డి అవినీతి ఆరోపణ లేని నాయకులని, ఒక్క మచ్చ కూడా లేని నాయకులని మానాల మోహన్ రెడ్డి అన్నారు. అవినీతి చేసేంది అహంకారపు మాటలు మాట్లాడేది ధర్మపురి అరవింద్ అని, నిజంగా అరవింద్ కు తన నిజాయితీ మీద నమ్మకం ఉంటే ఎన్నికల్లో నోట్లు పంచడం విషయంలో గానీ, మతం పేరుతో ఓట్లు అడగడంలో కానీ, అభివృద్ధి విషయంలో కానీ చర్చకు రావాలని, చర్చకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని, అరవింద్ సమయాన్ని స్థలాన్ని నిర్ణయించి మాకు సమాచారం అందించాలని అరవింద్ కు సవాల్ చేసారు. ఇంకోసారి కాంగ్రెస్ నాయకులపై గాని, సుదర్శన్ రెడ్డి పై కానీ అహంకారపు మాటలు మాట్లాడితే అసత్యపు ఆరోపణలు చేస్తే బిజెపి నాయకులను బట్టలు ఊడదీసి రోడ్లపై తరిమి కొడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పిసిసి ఉపాధ్యక్షులు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హాందాన్, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతిరెడ్డి రాజారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులు వేణు రాజ్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దయాకర్ గౌడ్, మీసాల సుధాకర్ రావు, సిరికొండ గంగారెడ్డి, వినయ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద హనుమాన్ జయంతి ముడుపుల ఆదాయం 2 లక్షల 89 వేలు



అక్షర విజేత మల్యాల కొండగట్టు
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రంమల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో పెద్ద హనుమాన్ జయంతికి దీక్షాసాములు భక్తులు సమర్పించిన ముడుపులను జూన్ 6వ తేదీ గురువారం విప్పగా 2,89,810 రూ లు వచ్చినట్లుగా ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు.లెక్కింపులో ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్,ఏఈఓ అంజయ్య,సూపర్డెంట్లు సునీల్,శర్మ ఆలయ అధికారులు సేవా సమితి సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ ప్యూరిఫైడ్ యంత్రాన్ని డొనేట్ చెసిన వరంగల్ భక్తుడు



అక్షర విజేత, కొమురవెల్లి:
కొమురవెల్లి దేవాలయం అన్న ప్రసాద వితరణ శాల వద్ద భక్తులకు శుద్ధి నీటిని అందించడానికి వరంగల్ కు చెందిన యశ్పాల్ సోనియా వరంగల్ కు చెందిన భక్తులు సుమారు నాలుగు లక్షల రూపాయల వ్యయంతో వాటర్ ప్యూరిఫైడ్ యంత్రాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు శుద్ధి చేసిన నీటిని అందియాలని ఉద్దేశంతో సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించారు దీనిని ఈవో చేతుల మీదుగా ఈరోజు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
జూన్, 06 నకిలీ కాలంచెల్లినవిత్తనాలు నిషేధిత పురుగుమందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు గురువారం జిల్లా కేంద్రంలోని ఎం/ఎస్ రాయల్ ఆగ్రోస్ విత్తనాలు, ఎరువులు పురుగుమందుల దుకాణాన్ని అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు విత్తన ఎరువుల గోదాం పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంపెనీ నిర్ణయించిన ధరలకే విత్తనాలను ఎరువులను విక్రయించాలని ఆదేశించారు విత్తనాలను ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు డీలరు లైసెన్సు వివరాలు దుకాణం అనుమతి వివరాలు స్టాకు నిలువ ధరల పట్టికను షాపు ముందు బోర్డుపై ఉంచాలన్నారు విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన తగిన రశీదును తీసుకోవాలన్నారు నకిలీ విత్తనాల విక్రయాల వల్ల రైతులు నష్టపోయినట్లయితే డీలర్లు సంబంధిత కంపెనీ యజమానులపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు రైతులు విత్తనాల ఖాళీ సంచులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని ఒకవేళ రైతు నష్టపోయినట్లయితే ఆయా కంపెనీల నుండి నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉందన్నారు రెవెన్యూ శాఖ వ్యవసాయ శాఖ పోలీస్ టాస్క్ ఫోర్స్ అధికారులు సమన్వయం చేసుకుని జిల్లాలో నకిలీ విత్తనాల రవాణా విక్రయాలు అరికట్టాలనితెలిపారుజిఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు మండల వ్యవయాధికారి ఖాదర్ హుస్సేన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారుఒకవేళ రైతు నష్టపోయినట్లయితే ఆయా కంపెనీల నుండి నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉందన్నారు రెవెన్యూ శాఖ వ్యవసాయ శాఖ పోలీస్ టాస్క్ ఫోర్స్ అధికారులు సమన్వయం చేసుకుని జిల్లాలో నకిలీ విత్తనాల రవాణా విక్రయాలు అరికట్టాలనితెలిపారుజిఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు మండల వ్యవయాధికారి ఖాదర్ హుస్సేన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ తల్లి ఉత్సవాలను నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనడం శోచనీయం

### -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యానారాయణ



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలను నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనడం శోచనీయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. గురువారం నగరంలోని జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ నాయకులు, సీఎం రేవంత్ రెడ్డి బుద్ధి తెచ్చుకొని ప్రవర్తిస్తారు అనుకుంటే, మళ్లీ అవే అహంకారపు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 6 నెలలలో ప్రజల విశ్వసాన్ని కోల్పోయి ప్రజలంతా ఏకం అయ్యి బుద్ధి చెప్పిన, ఆత్మవిమర్శ చేసుకోకుండా ఇంకా బిజెపి పార్టీ పైన ఏడవడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ 15 స్థానాలు గెలుస్తామని గొప్పలు పలికి, సొంత జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్సీ స్థానాల ఓటమికి బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేసారు. బిజెపి డబుల్ డిజిట్ గెలుస్తుందని చెప్పడం జరిగిందని, ఎనిమిది స్థానాలలో ప్రజలు బిజెపిని ఆశీర్వదించి భారీ మెజారితో గెలిపించారని, పలు చోట్ల రెండో స్థానంలో గట్టి పోటీ ఇవ్వడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ కి వచ్చిన సీట్లు కూడా బిఆర్ఎస్ చీకటి ఒప్పందంతోనే సాధ్యమైందని అన్నారు. ఫోన్ టాపింగ్, కాళేశ్వరం అంశాల పైన రేవంత్ కి, కెసిఆర్ కి ఒప్పందం కుదిరిందని ఆయన ఆరోపించారు. సీఎం రేవంత్ చిహ్నాలు, గుర్తులు మార్చే శ్రద్ధ, పాలనపైన పెట్టి ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తే బాగుంటదని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయకపోతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలను నిర్వహిస్తామనడాన్ని ఖండిస్తున్నామని, రేవంత్ సోనియా మెప్పు కోసం తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టె ప్రయత్నం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఆనాడు బలిదేవత సోనియామ్మ అన్న రేవంత్, ఈనాడు తెలంగాణ తల్లి అని, ఆమె పుట్టినరోజు తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించడం బిజెపి పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. రేవంత్ నీకు దమ్ముఉంటే సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని, మత రాజకీయాలతో ఓ వర్గం మెప్పు కోసం తెలంగాణ అమరుల ఆశయాలను, ఆకాంక్షలను ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టాలని చుస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఇందూర్ అర్బన్ లో పది శాతం ఓట్లు పెరిగాయని, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పిఠాన్ని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, స్థానిక కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి బడి బాట



అక్షర విజేత, మోర్తాడ్ :
బాల్కొండ నియోజకవర్గం లోని మండల కేంద్రమైన రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు బడిబాటను బాల్కొండ మండల ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, ఎంఈఓ బట్టు రాజేశ్వర్లు గురువారం ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా రూపొందించిన బడిబాట కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా బడి మానేసిన పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్నారు. మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తూ బడి మానిన, మానేసిన విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరుగుతుందన్నారు. కార్పొరేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన జరుగుతుందని, ఉత్తమ ఫలితాలు విద్యార్థులు సాధిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యాబోధన అందిస్తున్నారని వారు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత భోజనం, ఉచిత దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కాలర్ షిప్ అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించి తమ విద్యార్థుల భవిష్యత్తును, కుటుంబ పరిస్థితులను దిగజార్చుకోవద్దని వారు కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి చదివించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ప్రభుత్వాలు గురుకుల, మహిళా గురుకుల, ఆదర్శ పాఠశాలల్లో, మోడల్ పాఠశాలల్లో, ప్రభుత్వ కళాశాలలో ఉన్నత విద్య వరకు ఉచిత విద్య అందిస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఈ అవకాశం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువే విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాల్లోను, ప్రైవేటు ఉద్యోగాల్లోనూ అధిక ప్రాధాన్యత ప్రభుత్వం కల్పించింది అన్నారు. తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని, ఉన్నతస్థాయికి తమ పిల్లలు ఎదిగేలా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్య కొనసాగించి తమ పిల్లల భవిష్యత్తును ఉన్నత స్థాయికి చేరుకునేలా బడిబాటలో అధికారులకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, అంగన్వాడి కార్యకర్తలు, స్వయం సహాయక గ్రూపు మహిళలు, సీసీలు, వివో లు పాల్గొన్నారు.

## పిట్లంలో బడిబాట కార్యక్రమం ప్రారంభం



అక్షర విజేత పిట్లం.
బడిబాట కార్యక్రమం ప్రతిజ్ఞ చేసి ప్రారంభించారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిట్లం లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభించారు .కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ బృందం లిబడిబాట ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడిబాట 06.06.2024 నుండీ 19.06.2024 నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో బడి బయట పిల్లలను ఉపాధ్యాయులు గుర్తించి 100% ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చూడాలని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా అనుభవముగల ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అందిస్తామని తెలియజేస్తూ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమాన్ గౌడ్, రూప్ సింగ్, బన్సీలాల్ ,హట్టిసింగ్, అరుణ, సవెంతబాయి, సి ఆర్ పి హైమద్ భాషా ఎల్ ఈ ఆర్ పి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించాలి.

### చిగురుమామిడి మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి.



అక్షర విజేత: చిగురుమామిడి
బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని చిగురు మామిడి మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు.అంబేద్కర్ కూడలి వద్ద ర్యాలీ నిర్వహించారు.వారు మాట్లాడుతూ ఈనెల 06 తేదీ నుండి 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులలో విద్యాబోధన జరుగుతుందని తల్లిదండ్రులు తప్పకుండా ప్రభుత్వ బడుల్లోనే తమ పిల్లల్ని చేర్పించాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ కమిటీ లు, యువజన సంఘాలు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు, ఉపాధ్యాయులు కానుగంటి రాజమౌళి, శ్యామయ్య, జోష్ణ శంకరమ్మ, ప్రతిమ, ఎంపీటీసీ మిట్టపల్లి మల్లేశం, రవీందర్, జ్యోతి, సరోజన, షబానా అజ్మీ, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే అంజిబాబు



అక్షరవిజేతభీమవరం :
సార్వత్రిక ఎన్నికల్లో భీమవరం నియోజకవర్గం నుంచి విజయం సాధించిన జనసేన పార్టీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీని కలిశారు. భీమవరం అభివృద్ధికి కలిసి కట్టుగా పని చేద్దామని, మీకు మా సహకారం ఎప్పుడు ఉంటుందని, ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటానని అన్నారు. భీమవరంలో వ్యవసాయానికి కావలసిన సాగు నీరు, త్రాగునీరు, వైద్యం తదితర విషయాలపై మాట్లాడారు. భీమవరం అభివృద్దే లక్ష్యమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. జాయింట్ కలెక్టర్ ప్రవీణ్ ఆదిత్యను కూడా కలిశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న భూములను ఆక్రమిస్తున్న మహాదేవుని శ్రీనివాస్

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా అక్రమాలు**

**కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతోనే తతంగం**

**భూములు ఆక్రమిస్తున్న ఆలయ ఈవో మౌనం**

**దేవస్థానానికి భూమి దక్కేవరకు సిపిఎం పోరాటం**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**





అక్షర విజేత, కొమురవెల్లి: కొమురవెల్లి మల్లన్న ఆలయ భూములను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆక్రమిస్తున్నాడని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఆరోపించారు. గురువారం పార్టీ కార్యకర్తలతో కలిసి మల్లన్న ఆలయ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందే బీరయ్యతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిని అడ్డుపెట్టుకొని మల్లన్న ఆలయ భూములను ఆక్రమిస్తున్న మహదేవుని శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 7 సంవత్సరాల క్రితమే మల్లన్న భూములను సర్వే చేసి ప్రహరీ గోడలు నిర్మించారని తెలిపారు. ఆలయ ఆధీనంలో ఉన్న వందల కోట్ల విలువైన భూములను ఇటీవల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి పొందిన మహాదేవుని శ్రీనివాస్ చిరు వ్యాపారులకు కిరాయిలకు ఇచ్చి ఆర్థికంగా లబ్ధి పొందుతున్నాడని తెలిపారు. ఈ తతంగమంతా జనగామ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి కి తెలిసే జరుగుతుందన్నారు. భూ అక్రమాలకు పాల్పడుతున్న విషయాన్ని సొంత పార్టీ కార్యకర్తలే ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోలేదని స్పష్టం చేశారు. ఇంత జరుగుతున్న ఆలయ ఈవో బాలాజీ నోరు మెదపడం లేదని ఆలయ భూముల్లో ఆయన వాటా ఎంత అని ప్రశ్నించారు. మొన్నటి వరకు ఆలయ చైర్మన్ గా ఉన్న లక్ష్మారెడ్డి భూములు ఆక్రమణకు గురవుతున్న ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఈ భూములపై ఈవోకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన చర్యలు లేవని చెప్పారు. ఈ భూములు కోర్టు పరిధిలో ఉన్నాయని దేవాదాయశాఖ తరపున ఈవో కోర్టుకు హాజరు కాకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా శ్రీనివాస్ కు సహకరిస్తున్నాడని ఆరోపించారు. ఆలయ భూములను కాపాడాల్సిన ప్రతాపరెడ్డి భూ ఆక్రమణలకు పాల్పడుతున్న వ్యక్తికి సహకరించడం సిగ్గుచేటు అన్నారు. ఈ భూముల్లో వాటాలు మాట్లాడుకుని ఈ వ్యవహారానికి తెర లేపారని మండిపడ్డారు.వెంటనే భూఆక్రమణలకు పాల్పడుతున్న శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ నిరంతర పోరాటం నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందే బీరయ్య, సిపిఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి కుడికాల బాలమోహన్, జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్, అత్తిని శారద, బద్దిపడగ కృష్ణారెడ్డి, మండల నాయకులు తాడూరి మల్లేశం, బక్కెల్లి బాలకిషన్, ఆరుట్ల రవి, నీలా బిక్షపతి, కర్రోల్ల ఎల్లయ్య, ఆరుట్ల దయానంద్, రాళ్ల బండి నాగరాజు, కానుగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.



# నిరంజన్ రెడ్డిని విమర్శిస్తే సూర్యుని మీద ఉమ్మివేసినట్టే.

**-కాంగ్రెస్ అంతర్గతపోరును అందరిపై రుద్దడం తగదు.**

**-బిజెపి విజయానికి కాంగ్రెస్ వైఫల్యమే కారణం.**

**-ఎమ్మెల్యే అనుచిత వాక్యాలు మానుకోవాలి**

**పూటకో పార్టీ మార్చే మీరు బిఆర్ఎస్ వెంట్రుక కూడా కదలించలేరు.**

**-మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నీ విమర్శిస్తే అభివృద్ధిని కించపరిచినట్టే....**

**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
వనపర్తి గడిచిన 8నెలల కాలంలో నియోజకవర్గంలో చెప్పుకోవడానికి ఒక్క అభివృద్ధి లేక మైకు పట్టుకుంటే కర్ర కాల్చి వాత పెడతా, బొండపెడతా, పాతిపెడతా అంటూ ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతున్న ఊతపదాలు మానుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మండి పడ్డారు.
గురువారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు.
బిజెపి విజయానికి కాంగ్రెస్ వైఫల్యమే కారణమని ఆరోపించారు. వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మేఘారెడ్డి రాజకీయాలలో హుందాతనాన్ని కాపాడాలని తమ అంతర్గతపోరును అందరిపై రుద్దడం తగదని హితవు పలికారు. పూటకో పార్టీ మార్చే మీరు బిఆర్ఎస్ వెంట్రుక కూడా కదలించలేరని, రాజకీయాలు పార్టీల మూల సిద్ధంతాలపై ఉంటాయి ఏపార్టీ సిద్ధాంతం తెలియని మీరు సొంత పార్టీ వారిని ద్రోహులుగా చిత్రీకరించడం, నమ్మక ద్రోహులను అందలం ఎక్కించడం నీకు తెలిసిన విద్య అన్నారు.
మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి లక్ష 25వేల ఎకరాలకు శాశ్వత సాగునీరు అందించి కోట్లాది రూపాయలతో అభివృద్ధి సాధించిన మా నిరంజన్ రెడ్డిని విమర్శిస్తే సూర్యుని మీద ఉమ్మివేసినట్టే అవుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలకు మించిన అభివృద్ధి చేసి మాజీ మంత్రి నిరంజనుడు చరిత్ర సృష్టించి భావితరాలకు ఆదర్శంగా నిలిచారని చేతనైతే ఇంకా అభివృద్ధి చేసి చూపించాలని సవాల్ విసురుతున్నామన్నారు. ఇకనైనా విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్, తిరుమల్, ప్యాట తిరుపతయ్య పాల్గొన్నారు.

# బడిబాట- కార్యక్రమం

**- ప్రధానోపాధ్యాయులు ఎల్ కుమారస్వామి**



అక్షర విజేత న్యూస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ కుమారస్వామి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ మోట్లపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని 100% ఉత్తీర్ణతతో పాటు వివిధ కాంపిటీటివ్ పరీక్షలలో విజయాలు సాధిస్తున్నారని
ఎన్.సి. సి లోను ఆటలలోను రాష్ట్ర జాతీయ స్థాయిలో ప్రతిభాను చూపుతున్నారని అనుభవజ్ఞులు మరియు అంకిత భావం గల ఉపాధ్యాయులు ఉన్నారని
కావున మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించి విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడగలరని సూచించారు.
ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చిలుకూరి కరణ, ఉపాధ్యాయులు వి. నరసింహ స్వామి ,ఏ .సంపత్ కుమార్, బి .వీరయ్య
డి .ఉమారాణి ,కే .రవీందర్, కే. శ్రీధర్ స్వామి
ఎం .మధుసూదన్ ,జి .రాజయ్య, కే .రవి ప్రసాద్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, సదానందం, మహేష్ ,నాగేందర్ ,పద్మ, అంగన్వాడీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన జనసేనకి మంత్రిత్వ శాఖలో చోటు....

**మంత్రి రేసులో ఉన్నా నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ....**





అక్షరవిజేత భీమవరం :
ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి నర్సాపురం జనసేన పార్టీ తరపున సుమారు పది సంవత్సరాలు నిర్విరామంగా జనాల్లో ఉన్న వ్యక్తి బొమ్మిడి నాయకరే కావటం గమనార్హం జనసేన పార్టీ తరపున ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో అసెంబ్లీ అభ్యర్థిగా ఎంపికై మరియు మంత్రిత్వ శాఖ రేసులో కూడా ఉండటం అనేది మన జిల్లాకే గర్వకారణం రాజకీయాల్లో ఆదృష్టం ఎప్పుడు ఎవరిని వరిస్తుందో ఎవరూ చెప్పలేరు. నరసాపురం జిల్లా కేంద్రంగా ఎందరో రాజకీయ ఉద్ధండులు ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పారు. రాష్ట్ర జాతీయ రాజకీయాలను మలుపు తిప్పారు. సాధార ణంగా అసెంబ్లీ అభ్యర్థిగా ఎన్నికై రాష్ట్ర మంత్రి వర్గంలో మెరిసిన అధృష్ట వంతులు అతి తక్కువ మందే .సార్వత్రిక ఎన్నికలలో అనూహ్యంగా ఎన్డీయే కూటమి అభ్యర్థులుగా జెరపైకి వచ్చి రికార్డు స్థాయిలో భారీ మెజార్టీతో విజయ దుందబి మోగించిన నరసాపురం అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మరియు నరసాపురం పార్లమెంట్ బిజెపి ఎంపీ భూపతిరాజు శ్రీనివాస వర్మ మంత్రులు అయ్యే అవకాశం ఎక్కువగా కనిపిస్తోందని ప్రజలు చర్చించుకుంటున్నాడు మరియు భీమవరం నుంచి మూడుసార్లు అసెంబ్లీ అభ్యర్థిగా ఎంపికై భారీ మెజార్టీతో గెలుపొందిన పులపర్తి రామాంజనేయులు.(అంజి బాబు) తణుకు నుంచీ టిడిపి తరపున ఆరమిల్లి రాధాకృష్ణ భారీ మెజార్టీతో గెలుపొంది కేంద్ర మంత్రిత్వ శాఖ రేస్ లో ఉన్నారు రాష్ట్ర కేంద్ర స్థానం దక్కితే రాజకీయ చరిత్రలో రికార్డ్ సృష్టించిన వారవుతారు. నరసాపురం అసెంబ్లీ నరసాపురం పార్లమెంట్ స్థానాల్లో సరికొత్త మెజార్టీ రికార్డ్ సృష్టించారు. మరియు మంత్రి వర్గాల్లో కూడా స్థానం దక్కించుకుంటే రాజకీయచరిత్రలో నిలిచి పోతుంది.
%ళి19:08, 06/06/2024ం ం91 96667 89415: జుఅస

# అమ్మ ఆదర్శ పనులను పరిశీలించిన ఎంపీపీ





అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలం ముత్యంపేట,కొండగట్టు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పనులను ఎంపీపీ రవళి గురువారం పరిశీలించి పనులను నాణ్యతతో విద్యా సంవత్సరం ప్రారంభంలోపు పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషితో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలల్లో పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.
మాజీ జెడ్పిటిసి ఆదిరెడ్డి,శ్రీనివాస్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి జగదీశ్వర్,పిఆర్డిఈ మనోహర్,ఎఈ అధికారులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
శుక్రవారం జూన్ 7,2024

## యువతకు ఆదర్శంగా నిలిచిన జనసేన సీనియర్ నాయకులు శేషపు మణికంఠ



అక్షరవిజేత,భీమవరం:
పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం చినమిరం గ్రామంలో ఇమ్మానియేల్ చిన్నపిల్లల అనాథ ఆశ్రమం లో జనసేన సీనియర్ నాయకులు మణికంఠ పుట్టినరోజు పుట్టినరోజు సందర్భంగా తన వంతు సహాయం గా సోప్ బాక్సులు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు జనసేన నాయకులు శేషపు మణికంఠ మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని అనాథలకు తామే అన్ని అండగా ఉండి నిలుస్తామని తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపట్టాలన్న ముఖ్య ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామని, సేవే మార్గంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించారని వారికి అభినందనలు తెలుపుతూ తన పుట్టినరోజు సందర్భంగా ఎవరు లేని అనాథలకు ఈ దేశంలో ప్రతి ఒక్కరూ అండగా నిలిచి వారికి మేమున్నామంటూ భరోసా ఇవ్వాలని అన్నారు. ప్రతి ఒక్కరూ చిన మీరంలోని అనాథల ఆశ్రమానికి తమ వంతు కృషి చేయాలని కోరారు.

## పల్నాడు జిల్లాలో కౌంటింగ్ సందర్భంగా ఫలితాలు విడుదలైన తర్వాత నమోదైన కేసుల దర్యాప్తు వేగవంతం, ఇప్పటికి 60 మందిని అరెస్టు చేశాం- పల్నాడు జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఐపీఎస్.



అక్షర విజేత నర్సరావుపేట
పల్నాడు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో కౌంటింగ్ సందర్భంగా ఫలితాలు విడుదలైన తర్వాత జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో వున్నప్పటికీ కొంతమంది గుంపులుగా చేరి గ్రామాల్లో విచ్చలవిడిగా తిరుగుతూ ప్రభుత్వాస్తులను ధ్వంసం చేసి, ప్రత్యర్థుల ఇళ్లపై దాడులు చేసిన అన్ని సంఘటనలపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ కేసుల దర్యాప్తును ప్రత్యక్షంగా ఎస్పీ పర్యవేక్షిస్తూ దర్యాప్తు అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరుగుతుంది.దీనిలో భాగంగా జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇప్పటివరకు 38 కేసులు నమోదు చేసి,274 మందిని ముద్దాయిలుగా గుర్తించి,85 మందిని అరెస్టు చేయడం జరిగినది. కొంతమంది పరారీలో ఉన్నారు వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని ఎస్పీ తెలిపారు.

ఈ ఒక్క రోజే వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో 72మందిని అరెస్టు చేశామని వారినీ రిమాండ్ కి పంపిస్తామని తెలియజేశారు.

ఎవరైనా ప్రభుత్వ ఆస్తులైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్ లపై దాడులు చేసిన, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేసిన, వ్యక్తిగత దాడులకు పాల్పడిన అట్టి వారిపై కేసులు నమోదు చేసి జైళ్లకు పంపించడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలెవ్వరూ కూడా గ్రామాల్లో,పట్టణ ప్రాంతాల్లో రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే మాటలు మాట్లాడరాదని,కవ్వింపు చర్యలకు పాల్పడరాదని,విజయోత్సవ ర్యాలీలకు దూరంగా ఉండాలని ఇటువంటి వాటిలో పాల్గొంటే అట్టి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలియచేశారు..

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



అక్షర విజేత కొండపాక
కొండపాక జూన్ 6 గ్రామపంచాయతీ ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాగల లక్ష్మణ్ కోరారు. ఆయన గురువారం జిల్లా పంచాయతీ అధికారి దేవకి దేవికి వినతి పత్రం అందజేశాడు. పెండింగ్ వేతనాలు ఇప్పించాలని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బ్రాహ్మండ్లపల్లి పర్సరాములు, బత్తిని విజయ్ కుమార్, సంతోష్ కుమార్, ఆర్. రవి, పంతం రాజు వివిధ గ్రామాల సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- గురువారం రాష్ట్ర రాజధాని లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ముఖ్యమంత్రి దృష్టికి పలు ప్రాంతాల్లో ఉన్న ప్రధాన సమస్యల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించి గత అసమర్థ పాలన లో కొమరం భీం జిల్లా ఆసిఫాబాద్ నియోజక వర్గంలోఎన్నో గిరిజన ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు లేక పడరాని పాట్లు పడుతున్నారు అని వారి ప్రత్యేక అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరారు అలాగే ఆసిఫాబాద్ నియోజక వర్గ పరిసర ప్రాంతాల్లో కూడ సరైన అభివృద్ధి లేక జిల్లా వాసులు ఇబ్బంది పడుతున్నారు అని ముఖ్యమంత్రి కీ నివేదించారు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేస్తాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హమి ఇచ్చినట్టు శ్యామ్ నాయక్ ఫోన్ ద్వారా తన నియోజక వర్గ సహచరులకు తెలిపారు ఇదే తరుణం లో మొన్నటి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలో దేశం లో బిజెపి హవా ఉన్న ఆసిఫాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కి ఎక్కువ శాతం ఓట్లు రావడం గొప్ప విశేషం అని శ్యామ్ నాయక్ నీ అభినందించారు ఈ కార్యక్రమం లో వారి వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు

## ఐదేళ్లుగా వైకాపా చేసిన కర్మలే వారికి ఎదురొస్తుంటాయి: ప్రత్తిపాటి









అక్షర విజేత చిలకలూరిపేట
మనిషి చేసే ప్రతిపనికి ప్రతిఫలం అనుభవించి తీరాలి. ఈ కర్మ సిద్ధాంతం వైకాపా, ఎవరికైనా తప్పక వర్తిస్తుందన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఐదేళ్లుగా వాళ్లేం చేశారో రాష్ట్రం మొత్తం చూసిందని, దానికి ప్రతిఫలంగానే ఎన్నికల్లో ఓటమి మొదటి ప్రతిఫలం మాత్రమే అన్నారాయన. మంచికి మంచి, చెడుకు చెడే ఎదురు వస్తాయని వైకాపా నేతలంతా గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి ఘనవిజయంతో గురువారం కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి నివాసానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన వచ్చిన వారందరినీ ఆప్యాయంగా పలకరించి వారితో ఫొటోలు దిగారు. ఉదయం నుంచి మొదలైన ఆ సందడితో రోజంతా ప్రత్తిపాటి నివాసం అభిమానులతో కిక్కిరిసిపోయింది. పట్టణ పోలీస్‌స్టేషన్ సీఐ, ఎస్సైలు, ఉద్యోగులు సహా పలువురు ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు ప్రత్తిపాటి. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా స్థానిక సమస్యలను పరిష్కరించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. రానున్న ఐదేళ్లలో అమరావతి, పోలవరం పూర్తితో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, అభివృద్ధితో పాటు రాష్ట్రమంతా జలసవ్వడులతో సుఖశాంతులతో విలసిల్లే రోజులు త్వరలోనే చూడబోతున్నామన్నారు. చంద్రబాబు నాయకత్వం, దార్శనికతలే ఆ దిశగా నవ్యాంధ్రను నవశకంలోకి నడిపించబోతున్నాయని విశ్వాసం వ్యక్తం చేశారు ప్రత్తిపాటి పుల్లారావు.

## వాడింది గులాబీ వికసించింది కమలం



అక్షర విజేత సిద్దిపేట
రఘునందన్ గెలుపు పట్ల హర్షం బిజెపి నేత తొడుపు నూరి వెంకటేశం మెదక్ ఎంపీగా రఘునందన్ రావు గెలుపు పట్ల బీజేపీ నేత తొడుపునూరి వెంకటేశం హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను చిత్తు చేస్తూ మెదక్ ఖిల్లా పై బీజేపీ జెండా ఎగురవేసామని తెలిపారు. వాడింది గులాబీ వికసించింది కమలం అన్నారు. పార్టీ కోసం పార్టీ శ్రేణుల కోసం పార్టీ నాయకత్వ అడుగుజాడల్లో నడుస్తున్న రఘునందన్ రావు గెలిపించడం పట్ల మెదక్ పార్లమెంట్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు రాబోయే రోజుల్లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల కోసం ఎంపీగా రఘునందన్ రావు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తాడని అన్నారు. దేశ భవిష్యత్ తీర్చిదిద్దే మోడీ నాయకత్వంలో మన మెదక్ ఎంపీ రఘునందన్ రావు పలుపంచుకుంటారని అన్నారు. దేశ ప్రజల రక్షణ కే బిజెపి కవచంలా ఉందన్నారు. రఘున్న నాయకత్వంలో మన మెదక్ పార్లమెంటు నియోజక వర్గాన్ని అబివృద్ధి చేసుకుందామన్నారు.

## మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన డిసిసిబి చైర్మన్



అక్షర విజేత కొండపాక
కొండపాక జూన్ 6 రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. డిసిసిబి ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా మంత్రికి దేవేందర్ రెడ్డి వివరించారు 400 కోట్ల లావాదేవీలతో ఉన్న బ్యాంకును 2200 కోట్ల లావాదేవీలకు తీసుకువచ్చి అభివృద్ధి చేసినట్టు ఆయన వివరించారు. రైతులకు అన్ని విధాలుగా డీసీసీబీ అండ గా ఉండి సేవలు అందించాలని మంత్రి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో డీసీసీబీ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, పోలీస్ కృష్ణ ఉన్నారు.

## మదర్ థెరిసా పీస్‌ఫుల్ జాతీయ అవార్డు 2024 అందుకున్న సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్



అక్షరవిజేత, దేవరకొండ
దేవరకొండ మండలం, కొమ్మపల్లి గ్రామానికి చెందిన సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ 2024 సంవత్సరానికి గాను సహారా చారిటబుల్ ట్రస్ట్ అందించినటువంటి మదర్ తెరిసా శాంతి జాతీయ స్థాయి అవార్డును చైర్మన్ డాక్టర్ అక్లాక్ అందించారు. గత 25 సంవత్సరాలుగా సేవలను గుర్తించి ఈ అవార్డును అందించినట్టు తెలిపారు.జాతీయ స్థాయిలో ఈ అవార్డు తీసుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. మరింత ఉత్సాహంతో ప్రజా,సమాజిక ఉద్యమంలో పాల్గొని ప్రజల కోసం పని చేస్తానని తెలిపారు

## మద్యం సేవించి వాహనం నడిపిన ఒక్కరికి జైలు శిక్ష 21 మందికి 10,500 వేల రూపాయలు జరిమానా

అక్షర విజేత సిద్దిపేట
సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ, సిబ్బందితో గత రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 21, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా గురువారం రోజు సిద్దిపేట అడిషనల్ జెఎఫ్సియం వి. శ్రావణి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 21 మందికి ? 10,500/-వేల రూపాయల జరిమాన...ఇందులో నుండి ఒక్కరికి 1 రోజు జైలు శిక్ష విధించారు1 రోజు జైలు శిక్ష పడిన అతని వివరాలు.బండల కిష్టయ్య తండ్రి బాలమల్లు, గ్రామం చెప్యాల, మండలం మిరుదొడ్డి.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, మాట్లాడుతూలి మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగం పోటీలు



అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా
బ్యూరో:రెబ్బెన మండలం గోలేటి టౌన్ షిప్ లోని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఈనెల 9వ తేదీన ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగం పోటీలను రాష్ట్ర చెస్ అసోసియేషన్ సౌజన్యంతో జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్ సంపత్ కుమార్ గౌరవ అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు లు ఒక ప్రకటనలో తెలిపారు పోటీలను స్విస్ లీగ్ పద్ధతిలో అండర్ 9అండర్ 13 అండర్ 15 విభాగాలతో పాటు ఓపెన్ టు ఆల్ క్రీడాకారులకు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు అలాగే అండర్ 9 అండర్ 13 విభాగాలలో ప్రతిభ కనబరిచిన వారిని త్వరలో హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు పూర్తి వివరాలకు చెస్ ఆర్బిటర్ అంబాల కల్పన సెల్ నెంబర్ 8 9 7 8 1 4 6 4 5 6 సంప్రదించాలన్నారు క్రీడాకారులకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు

అక్షర విజేత NEWS
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం జూన్ 7,2024
హైదరాబాద్

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

### మండల విద్యాధికారి పి. శ్రీనివాసరెడ్డి



అక్షర విజేత కొండపాక

కొండపాక జూన్ 6 బడీడు పిల్లలను బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. కొండపాక మండలం దుద్దెడలో గురువారం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మకమైన విద్యతో పాటు విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, న్యూట్రిషన్, ఉచిత పుస్తకాలు, నోటు పుస్తకాలు అందివ్వడం జరుగుతుందని ప్రైవేటు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈనెల 19 వరకు బడిబాట కార్యక్రమం జరుగుతుందని పిల్లలందరినీ చేర్పించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద బడుగు బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తుకు ప్రోత్సాహం అందించిన వారమవుతామన్నారు. సిరిసినగండ్ల ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెద్ది విఠల్ ప్రారంభించారు. అలాగే కొండపాక, మర్పడగ తదితర గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.

## ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు

### ఐదు సంవత్సరాల పిల్లలు బడిలో ఉండాలి



కుకునూరుపల్లి లో అమ్మ ఆదర్శ కమిటీ వారితో సమావేశము ఏర్పాటు చేసి బడిబాట కార్యక్రమం ప్రారంభించినది దీనిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి లాభాలు అమ్మ ఆదర్శ కమిటీ వారి తోటి చర్చించడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫామ్స్ మధ్యాహ్న భోజనము నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని వారికి తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థిని విద్యార్థుల యొక్క ఇండ్లను సందర్శించి పాఠశాల విద్యార్థులకు మా పాఠశాలకు రమ్మని తెలియపరచడం జరిగింది ప్రైవేట్ పాఠశాలలో వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని వారికి తెలియపరచడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని నాణ్యమైన బోధిస్తున్నారని అనుభవాలు అయిన ఉపాధ్యాయులు ఉన్నారని సంవత్సరానికి సంవత్సరము శిక్షణ తీసుకున్న ఉపాధ్యాయులు వారికి బోధిస్తున్నారని ఈ సమావేశంలో చర్చించి కరపత్రాలు ఇంటింటికి పంచడం జరిగింది. దీనిలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మండల నోడల్ ఆఫీసర్ బి సత్తయ్య గారు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సభ్యులు పాల్గొన్నారు

## శ్రీ దత్త సాయి సన్నిధిలో గురువారం అమావాస్య పూజ భక్తులకు అన్నదాన కార్యక్రమం



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట సుబ్బయ్య తోట శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ సాయి టెస్ట్ ఆధ్వర్యంలో వేంచేసి ఉన్న శ్రీ దత్త సాయి సన్నిధిలో ఈరోజు జేష్ఠ మాసం అమావాస్య గురువారం శనీశ్వర స్వామి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు దత్త సాయి సన్నిధిలో జరిగి ఉన్నాయి బాబా కి పంచామృతాలతో అభిషేక పూజ అర్చన కార్యక్రమం జరిగింది అనంతరం కొమ్మూరి మాధురి ఆర్థిక సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో జై జై సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ మాట్లాడుతూ భక్తులు దత్త సాయి సన్నిధిలో జరిగే అన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తూరు హనుమంతరావు అయినవోలు హనుమంతరావు షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల లపై ఇంటింటి సర్వే






అక్షర విజేత సిద్దిపేట

జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల లపై ఇంటింటి సర్వే నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్ పైన నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా జిల్లా తరపున హైదరాబాద్ లో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్స్ చే ప్రొజెక్టర్ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మొబైల్ అప్లికేషన్ చేసే విధానం గుర్చి క్లుప్తంగా వివరించారు.ఈ మొబైల్ అప్లికేషన్ సర్వే కోసం జిల్లాలోని అయా గ్రామాలలో పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టిచర్స్, ఆశా వర్కర్లు, ఇతరులను దాదాపు 1200 మందికీ రెండు సెషన్లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో సుమారు 2లక్షల17 వేల నల్ల కనెక్షన్లు ఉన్నాయు. ఈ సర్వే జిల్లాలో మిషన్ భగీరథ కనెక్షన్ ఎన్ని? ఇతర నళ్ళ కనెక్షన్లు ఎన్ని? నీరు వస్తున్న, నీరు రాని కనెక్షన్ల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం ముఖ్య ఉద్దేశం. ప్రతి ఆపరేటర్ ఇంటింటికీ తిరిగి నల్ల కనెక్షన్ చెక్ చేసి కుటుంబ సభ్యుల వివరాలను ఈ మొబైల్ అప్లికేషన్లో ఎంట్రీ చెయ్యాలి. సర్వే లొ తప్పనిసరి గా 2 పోటోగ్రాఫ్స్ 1. నళ్ళ కనెక్షన్ పోటో 2. కుటుంబ యజమాని పోటో తీసుకోవాలి. ప్రతి ఆపరేటర్ రోజు 25 అప్లికేషన్లు 10 రోజుల పాటు చెయ్యాల్సి ఉంటుంది. ఈ సర్వే అత్యంత పారదర్శకంగా పూర్తి చెయ్యాలి. మున్సిపాలిటీలొ ఇంటింటి కి ఎక్కవ కనెక్షన్లు ఉన్న యెడల కుటుంబంలో సభ్యుల వివరాలతో కూడిన విధంగా ఇంటి యజమానులు వివరాలను ఎంట్రీ చెయ్యాల్సి ఉంటుంది. ఓక కనెక్షన్ కి ఓకరి వివరాలు మాత్రమే అప్లోడ్ అవుతాయి. రెండో కనెక్షన్ కి కుటుంబం లో వారసుల వివరాలను అప్లోడ్ చెయ్యాలి. మున్సిపాలిటీ లలో మున్సిపల్ కమిషనర్లు, మెజర్ పంచాయతీలలో ఎంపిడిఓ, ఎంపిఓ మానిటర్ చెయ్యాలి. ఈ సర్వేను విజయవంతం గా పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ రమేష్, డిపిఓ దేవకి దేవి, మిషన్ భగీరథ ఎస్ఇ శ్రీనివాస్ చారి, ఈఈ గిరిధర్ మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు

## కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి.

### రామకృష్ణాపూర్ ఓబీ కన్వేయన్స్ డ్రైవర్లు సిఐటియులో చేరిక




అక్షర విజేత రామకృష్ణాపూర్

రామకృష్ణాపూర్ ఓసిలో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం కృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి దూలం శ్రీనివాస్ ఎస్సీ కేఎస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఓబీ కార్మికులందరూ సిఐటియు యూనియన్ లో చేరడం జరిగింది. కన్వియన్స్ డ్రైవర్లకు కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కన్వేయన్స్ డ్రైవర్లు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. వాటిని పరిష్కరించడంలో యాజమాన్యం పూర్తిస్థాయిలో స్పందించడం లేదు. ముఖ్యంగా సీఎం పిఎఫ్ అమలు విషయంలో సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేస్తూ, అధికారులకు, సీఎం పిఎఫ్ కమిషనర్ కు అనేక దఫాలుగా మెమోరండాలు కూడా ఇవ్వడం జరిగింది. అయితే ఓనర్లు కార్మికులకు సీఎం పిఎఫ్ అమలు చేయవద్దని హైకోర్టు, సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించడం జరిగింది. కోర్టులు సైతం కార్మికుల పక్షాన తీర్పునివ్వడం శుభ పరిణామం. కాబట్టి సింగరేణి యాజమాన్యం వెంటనే కన్వియన్స్ డ్రైవర్లందరికీ సీఎం పిఎఫ్ అమలయ్యే విధంగా చొరవ తీసుకోవాలని, అలాగే సంవత్సర కాలం నుండి ఓనర్ల బిల్లు నుండి సీఎం పీఎఫ్ కోసం 15% కట్ చేసిన డబ్బులను కార్మికులకు సీఎం పిఎఫ్ నెంబర్ ఇచ్చి, సంవత్సర కాలం నుండి కట్ చేసిన డబ్బులను కార్మికుల అకౌంట్లో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. అదే విధంగా ప్రతినెలా ఏడవ తారీకు వేతనాలు ఇచ్చే విధంగా, డ్రైవర్ల అందరికీ ఆసుపత్రి బుక్స్ అమలు చేసే విధంగా యజమాన్యం స్పందించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా కోరడం జరిగింది. అలాగే ఓనర్స్ తమ డిమాండ్లను పరిష్కరించాలని 5వ తారీఖు నుండి చేస్తున్న సమ్మెపై యాజమాన్యం స్పందించి వెంటనే పరిష్కార దిశగా కదలాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వేయన్స్ డ్రైవర్ మందమరి డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కే.తిరుపతి, యు.రవి, ఎండి చాంద్ పాషా ,కుమార స్వామి, యం. రమేష్, బి. వెంకటేశ్, యండి. రాజ్ మహ్మద్, యండి. సాజీత్, కె. తిరుపతి, ఎ.రాజు, యం.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కన్వేయన్స్ డ్రైవర్ మందమరి డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కే.తిరుపతి, యు.రవి, ఎండి చాంద్ పాషా ,కుమార స్వామి, యం. రమేష్, బి. వెంకటేశ్, యండి. రాజ్ మహ్మద్, యండి. సాజీత్, కె. తిరుపతి, ఎ.రాజు, యం.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు గురువారం జిల్లా కేంద్రంలోని బజారువాడ ప్రాంతంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి, ఏ.పి.ఓ. శ్రీనివాస్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను వేగవంతం చేసి పాఠశాలల పున ప్రారంభంలోగా పూర్తి చేయాలని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య బోధన అందించేందుకు ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు విద్యుదీకరణ, మూత్రశాలలు ఇతర మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని సందర్శించి పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించేందుకు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## షార్ట్ సర్క్యూట్ తో ఆస్తి నష్టం



అక్షర విజేత మరిపెడ:-

ప్రమాదవశాత్తూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గృహ ఉపకరణాలు దగ్ధమైన సంఘటన మండలంలోని కోట్యా తండ శివారు చౌలా తండాలోని అంగోతు సేవ్యా ఇంట్లో చోటుచేసుకుంది.బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం అర్ధరాత్రి ఉరుములతో కూడిన వర్షం కురిసినప్పుడు సేవ్యా ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగాయన్నారు.ఎవరు గమనించక పోవడంతో ఇంట్లో మొత్తం మంటలు వ్యాపించి టీవీ,కూలర్,ఫ్యాన్, ఫ్రిడ్జ్,మంచం,బీరువాలోని ముప్పై వేల నగదు,చీరలు మొత్తం అగ్నికి ఆహుతయ్యాయని విలపించారు.వీటి విలువ సుమారు రెండులక్షల ఉంటుందని తెలిపారు.కట్టుబట్టలతో మిగిలిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని వారు కోరారు.

## మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమంలో పాల్గొన్న జిన్నారం సీఐ సుధీర్ కుమార్



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశానుసారం హత్నూర మండల పరిధిలోని ఆటోలకు మై ఆటో ఇస్ సేఫ్ అనే కార్యక్రమాన్ని హత్నూర మండల ఎస్సై సుభాష్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిన్నారం సీఐ సుధీర్ కుమార్ పాల్గొని ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఆటోలో వెళ్లినప్పుడు ప్రయాణికుల భద్రత కోసం ఈ స్టిక్కర్ పంపిణీ చేయడం జరుగుతుందని సిఐ సుధీర్ కుమార్ తెలిపారు. ఆటోలో ప్రయాణించే ప్రయాణికులకు ఏ మాత్రం సందేహాలు కలిగిన సురక్షితంగా వారి ప్రయాణం సాగాలని దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఆటోలో ప్రయాణించే ప్రయాణికులకు ఏ మాత్రం సందేహాలు కలిగిన సురక్షితంగా వారి ప్రయాణం సాగాలని దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మంత్రి సీతక్క,ఎమ్మెల్యేలు



అక్షర విజేత మరిపెడ:–
ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని కలిసిన మానుకోట పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ని మంత్రి సీతక్క మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పినకపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపగా సీఎం గెలిచిన పోరిక బలరాం నాయక్ కు,ఎమ్మెల్యేలకి అభినందలు తెలిపారు.

## ఇప్పటికైనా వైకాపా ఓటమిని హుందాగా అంగీకరిస్తే మేలు: ప్రత్తిపాటి

**తెదేపా అధినేత చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాటి**



అక్షర విజేత చిలకలూరిపేట
ఇప్పటికైనా ప్రజలపై నిందలు వేయడం, సాకులు మాని వైకాపా, జగన్ రెడ్డి ఓటమిని హుందాగా అంగీకరిస్తే మేలని హితవు పలికారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ప్రజల విశ్వాసాన్ని కొనసాగించడమంటే మోసాల పునాదులపై ఎదిగి అబద్ధపు ప్రచారాలతో నెట్టుకొచ్చినంత సుళువు కాదని ఇప్పటికైనా వాళ్లు తెలుసుకుంటే మేలన్నారాయన. చంద్రబాబు వంటి అలుపెరగని పోరాటయోధుడిని అవమానించిన, అక్రమకేసులు పెట్టి అరెస్టు చేసిన రోజే వాళ్ల గొయ్యి వాళ్లే తవ్వుకున్నారని ఇంకా గ్రహించలేక పోతే ఎలా అని చురకలు వేశారు. కూటమి అద్భుత విజయం, రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుతో పాటు కేంద్రంగా కీలకశక్తిగా తెలుగు దేశం పార్టీ అవతరించిన నేపథ్యంలో గురువారం పార్టీ అధినేత చంద్రబాబును మర్యాదపూర్వక ంగా కలిశారు ప్రత్తిపాటి. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలోనే ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట నుంచి 33 వేలకుపైగా ఓట్లతో గెలుపొందిన ప్రత్తిపాటిని చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి అయిదేళ్లుగా వైకాపా ఎన్ని ఇబ్బందులు పెట్టినా, పార్టీని ఎంతగా విచ్ఛిన్నం చేయాలని చూసినా కార్యకర్తలు, నాయకు ల్లో చంద్రబాబు నింపిన స్ఫూర్తే తమను మళ్లీ ఈ స్థాయిలో తలెత్తుకుని నిల్చునేలా చేసిందన్నారు.



## కూటమికి ఈ రాష్ట్రంలో ఇచ్చిన తీర్పు నా భూతో నా భవిష్యత్తు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్...!

### తాడేపల్లిగూడెం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తొలి మీడియా సమావేశం...



లిఅక్షరవిజేత,భీమవరం: తాడేపల్లిగూడెంలో భారీ మెజారిటీతో నన్ను గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు.నాకు ఇచ్చిన అవకాశంతో ఈ తాడేపల్లి గూడెంను ఒక మోడ్రన్ టౌన్ తీర్చిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.ఈ నియోజకవర్గంలో ఎవడైనా లంచం అడిగితే వాడ్ని పంపించే బాధ్యత తీసుకుంటున్నాం.నేను లంచం తీసుకోను ఎవరిని తీసుకొనివ్వను.ప్రజలకు ఈ ఐదేళ్లలో చాలా అన్యాయం జరిగింది.జనసేన, తెలుగు దేశం, బీజేపీ కార్యకర్తలు నా వెన్నంటి విజయం కోసం ఎంతగానో కృషి చేసారు. అందరూ కలిస్తే రిజల్ట్ ఇలాగే ఉంటుంది.మీ ఇంట్లో పెద్ద కొడుకు గా ఉంటా తాడే పల్లిగూడెం నియోజ కవర్గంలో మీకు ఏ సమస్య వచ్చిన నా తలుపు కొట్టండి. నేను ఉన్నది మీ మీద పెత్తనం చేయడానికి కాదు మీకు సేవ చేయడానికి మాత్రమే. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి ఈతకోట తాతాజీ, తెలుగు దేశం పార్టీ ఇంచార్జి వలవల బాబి.తధితరులు పాల్గొనారు.

## ఆంధ్రప్రదేశ్ లో సాక్షి, టివి9, ఎన్టీవీ, 10 టీవీ ప్రసారాలు బంద్.

**స్వచ్ఛదంగా నీలి మీడియా ని బ్యాన్ చేస్తున్న కేబుల్ ఆపరేటర్లు.**

**రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి ని దెబ్బతీసే విధంగా వార్తలు వండి వార్చడంతో కేబుల్ ఆపరేటర్ల ఏకగ్రీవ నిర్ణయం.**

**ఒకే రోజు 12 లక్షలు పడిపోయిన ఫేక్ పేపర్ సాక్షి సర్కులేషన్.**

లిఅక్షరవిజేత,భీమవరం : ఆంధ్రప్రదేశ్ లో సాక్షి, టివి9, ఎన్టీవీ, 10 టీవీ ప్రసారాలు బంద్ అయ్యాయి. స్వచ్ఛదంగా నీలి మీడియా ని బ్యాన్ చేస్తున్నారు కేబుల్ ఆపరే టర్లు. రాష్ట్ర ప్రయోజ నాలు, అభివృద్ధి ని దెబ్బతీసే విధంగా వార్తలు వండి వార్చడంతో కేబుల్ ఆపరేటర్ల ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎంఎస్ఓ లు రాష్ట్ర అభివృద్ధి కి ఆటంకం కలిగించేలా వార్తలు ప్రసారం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాష్ట్రం లో అధికారం మారి 48 గంటలు గడుస్తున్నా ఆయా ఛానెల్స్ యజమానుల తీరు మారకపోవడం, అందులో పనిచేసే పెయిడ్ జర్నలిస్టులు, యాంకర్లు ఇంకా రాష్ట్రం పై విషం చిమ్మడం, కొత్త ప్రభుత్వం కొలువు తీరకముందే వ్యతిరేక వార్తల తో రెచ్చిపోవడం, రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినేలా వార్తలు వండి వార్చడం వంటి అంశాలను కేబుల్ ఆపరేటర్లు సీరియస్ గా తీసుకున్నారు. 5 ఏళ్ళు రాష్ట్రాన్ని నాశనం చేసారు. ఇప్పుడు కూడా మారకపోతే ఎలా అంటూ స్వచ్ఛందంగా ఆయా ఛానెల్స్ ని బంద్ చేస్తున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఫైబర్ గ్రిడ్ లో కూడా ఈ ఛానెల్స్ తక్షణమే ఆపాలని నిర్ణయం తీసుకున్నారు. మరో పక్క ఒకే రోజు 12 లక్షలు పడిపోయిన ఫేక్ పేపర్ సాక్షి సర్కులేషన్ పడిపోయిన వార్త కూడా సంచలనం సృష్టించింది. ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, వాలంటీర్లు ఇలా అందరూ సాక్షి చదవాలి అని ప్రజా సొమ్ము దుర్వినియోగం చేసి 12 లక్షల ఫేక్ సర్కులేషన్ ను అధికంగా చూపించారు. ఇప్పుడు అధికారులు ప్రభుత్వం మారడంతో మరు క్షణమే సాక్షి కనపడితే కాళ్లు విరగ్గొడతామ్ అని కింది స్థాయి అధికారులకు ఉత్తర్వులు జారీ చేసారు. దాంతో ఒకే రోజు సాక్షి 12 లక్షల సర్కులేషన్ కోల్పోయింది.

## గ్రూప్-1 పరీక్షను కట్టుదిట్టమైన భద్రత నడుమ నిర్వహించాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–
జూన్, 06: ఈనెల 9న నిర్వహించే గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ మహేందర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు ఎస్పీలతో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్సో సూచించారు. ఇప్పటికే అన్ని పరీక్షా కేంద్రాల సూపరిండెంట్లు, ఇన్విజిలేటర్లకు శిక్షణ అందించినట్లు తెలిపారు పరీక్షా పత్రాలను స్ట్రాంగ్ రూంలో భద్రపరుస్తూ పూర్తి బందోబస్తు కల్పించాలన్నారు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వరరావుతో కలిసి వీడియో కాన్ఫరెన్సో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని 06 పరీక్షా కేంద్రాలు, 1271 మంది అభ్యర్థులు, కాగజ్ నగర్ పట్టణంలోని 07 పరీక్షా కేంద్రాలలో 1512 మంది హాజరవుతారని తెలిపారు పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించనున్నట్లు చెప్పారు పరీక్షా కేంద్రానికి మూడు కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు
ఈ వీడియో కాన్ఫిరెన్స్ గ్రూప్ 1 జిల్లా సమన్వయ కర్త నరసింహం సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## హరిహర హోల్ సేల్ కిరాణా షాప్ పై పోలీసుల దాడి



అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట పట్టణం సుభాష్ రోడ్ లో హరిహర హోల్ సేల్ కిరాణా షాపులో షాపు యజమాని గుండ శ్రీనివాస్ తండ్రి వెంకటేశం, శ్రీనివాస్ నగర్ సిద్దిపేట పట్టణం. ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు అంబర్, బ్లూబుల్, అమ్ముచున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు వన్ టౌన్ పోలీసులు కలసి వెళ్లి షాపులో తనిఖీలు నిర్వహించగా ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు టొబాకో ప్యాకెట్లు విలువ 2,73,700/– లక్షల రూపాయల విలువ గలవి పట్టుకుని వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.సిద్దిపేట పట్టణం కరీంనగర్ రోడ్ సంజీవయ్య నగర్ సిఎస్ఆర్ ఎంటర్ప్రైజెస్ హోల్సేల్ షాప్ లో షాపు యజమాని చీకోటి శ్రీనివాస్ తండ్రి రాములు, గ్రామం పొన్నాల మండలం సిద్దిపేట అతను తన షాపులో ప్రభుత్వం నిషేధించిన టొబాకో ప్యాకెట్లు అమ్ముచున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు సిద్దిపేట టూ టౌన్ పోలీసులు వెళ్లి తనిఖీలు నిర్వహించగా టొబాకో ప్యాకెట్లు విలువ 1,41,750/– వేల రూపాయలు గలవి పట్టుకొని సిద్దిపేట టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు పట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రభుత్వం నిషేధించిన గుట్కాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గ్రామాలలో,పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## విద్యార్థులు నిత్య "సాధన-ప్రతిభ"తో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :– కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన సూరారం డివిజన్ కు చెందిన సాధన హై స్కూల్, గాజులరామారం డివిజన్ కు చెందిన ప్రతిభ హై స్కూల్ విద్యార్థులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 10/10 పాయింట్లతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు బి. హేమంత్, సిహెచ్. రమ్యశ్రీ, త్రిష, జోహా ఆఫ్రిన్ లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ విద్యార్థులు నిత్య "సాధన"తో విద్యను అభ్యసిస్తే తమ "ప్రతిభా"పాటవాలతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు ప్రోత్సహకాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సాధన స్కూల్ కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి, ప్రతిభ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు ప్రోత్సహకాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సాధన స్కూల్ కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి, ప్రతిభ స్కూల్ ప్రిన్సిపాల్ సబిత, సాధన స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ కవితా రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ జి. సంతోష్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం జూన్ 7,2024

## సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేతకు ఘన సన్మానం.







అక్షర విజేత, మరికల్/ధన్వాడ
నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య చంద్ర ఫౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని మరికల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం శాలువాలు పూలమాలలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మరికల్ మండలంలోని యూత్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ, మరికల్ మండలంలోని మాద్వార్ ,మరికల్ ,ఎలిగండ్ల, పెద్ద చింతకుంట ధన్వాడ నారాయణపేట తదితర మండలాల గ్రామాల నుండి భారీ సంఖ్యలో కేకుల కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా జన్మదినాన్ని పురస్కరించుకొని శాలువాలు పూలమాలలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మరికల్ మండల అధ్యక్షులు బెలగొంది వీరన్న, మరికల్ గ్రామ ఎంపీటీసీ సీమ గోపాల్ ,మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కాటికొండ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, నాయకులు గోవర్ధన్ రఘు, శంకర్, రాజు, సత్యనారాయణ, పి రాఘవేంద్ర రామకృష్ణ జంగిడి శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి ఆంజనేయులు శివకుమార్ ,నాగరాజు ,మల్లేష్, మంగలి రఘు, అన్వర్, రవి ఆంజనేయులు, రాజు, పసుపుల నర్సింలు, గొల్ల రాజు, గొల్ల ఆంజనేయులు,గొల్ల విజయ్ , మాధవరం మొగులయ్య, కే అంజనేయులు ,కే ,భూపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు



అక్షర విజేత న్యూస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి..
జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గురువారం రోజున రంగపురం గ్రామానికి చెందిన బల్గూరి రామారావు, నాంపల్లి రామక్క, దశరథం పాత ఇసిపెట గ్రామానికి చెందిన జన్నెపోచమ్మ ఇసిపేట గ్రామానికి చెందిన పిన్నింటి తిరుపతిరావు కూతురు, పెంతల రాజయ్య, మొగుళ్లపల్లి గ్రామానికి చెందిన బత్తిని నరసింహరాములు గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా వారి యొక్క కుటుంబాలను పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం మాట్లాడుతూ వారి కుటుంబాలను అన్ని విధాల ఏ సమస్య వచ్చినా ఆదుకుంటానని భరోసా కల్పించారు వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ శాఖ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## అమావాస్య సందర్భంగా కట్టమైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజా అభిషేకం కేజీ వెండి కిరీటం

**అమ్మవారి నగలు చోరీకి పాల్పడిన దొంగలను పట్టుకుంటే**
**రూ.51 వేలు నగదు బహుమతి**
**ప్రకటించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్**
**ప్రతి అమావాస్యకి 19 మాసాములుగా భక్తులకు అన్నదానం**




అక్షర విజేత,తాండూరు
తాండూరు పట్టణం లోని ఆదర్శనగర్ లో అత్యంత శక్తివంతమైన శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి అమావాస్య సందర్భంగా గురువారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్ ప్రత్యేక పూజా అభిషేకం నిర్వహించి. మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్ అమ్మవారికి కిలో వెండితో కీరీటం చేయిస్తానని అన్నారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ అదేవిధంగా అమ్మవారి దేవాలయంలో నగలను ఎత్తుకెళ్లిన దొంగలను పట్టుకుంటే రూ. 51 వేల నగదును బహుమతి అందజేస్తానని
తెలిపారు. శ్రీ కట్టమైసమ్మ తల్లి ఎంతో మహిమాన్వితురాలని అన్నారు. ఆలయంలో అమ్మవారి నగలను దోచుకెళ్లడం. మహాపాపం అని అన్నారు. దొంగలను పోలీసులు త్వరగా పట్టుకోవాలని కోరారు.కొంగు బంగారంగా కొలువుదిరిన అతి శక్తివంతమైన శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో భక్తి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా అభిషేకం నిర్వహించి అల్లంపల్లి ప్రకాష్, కుమ్మరి నర్సింలుల ఆధ్వర్యంలో ప్రతి అమావాస్యకు 19 నెలలుగా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ముఖ్య సలహాదారులు పాపయ్య, ఉపాధ్యక్షులు వేణుగోపాల్, అంజయ్య, మెకానిక్ సుధాకర్, ఆలయ పూజారి, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి ఉత్సవాలను నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనడం శోచనీయం

### -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యానారాయణ



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలను నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనడం శోచనీయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. గురువారం నగరంలోని జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ నాయకులు, సీఎం రేవంత్ రెడ్డి బుద్ధి తెచ్చుకొని ప్రవర్తిస్తారు అనుకుంటే, మళ్లీ అవే అహంకారపు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 6 నెలలలో ప్రజల విశ్వసాన్ని కోల్పోయి ప్రజలంతా ఏకం అయ్యి బుద్ధి చెప్పిన, ఆత్మవిమర్శ చేసుకోకుండా ఇంకా బిజెపి పార్టీ పైన ఏడవడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ 15 స్థానాలు గెలుస్తామని గొప్పలు పలికి, సొంత జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్సీ స్థానాల ఓటమికి బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేసారు. బిజెపి డబుల్ డిజిట్ గెలుస్తుందని చెప్పడం జరిగిందని, ఎనిమిది స్థానాలలో ప్రజలు బిజెపిని ఆశీర్వదించి భారీ మెజారితో గెలిపించారని, పలు చోట్ల రెండో స్థానంలో గట్టి పోటీ ఇవ్వడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ కి వచ్చిన సీట్లు కూడా బిఆర్ఎస్ చీకటి ఒప్పందంతోనే సాధ్యమైందని అన్నారు. ఫోన్ టాపింగ్, కాళేశ్వరం అంశాల పైన రేవంత్ కి, కెసిఆర్ కి ఒప్పందం కుదిరిందని ఆయన ఆరోపించారు. సీఎం రేవంత్ చిహ్నాలు, గుర్తులు మార్చే శ్రద్ధ, పాలనపైన పెట్టి ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తే బాగుంటదని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయకపోతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలను నిర్వహిస్తామనడాన్ని ఖండిస్తున్నామని, రేవంత్ సోనియా మెప్పు కోసం తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టె ప్రయత్నం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఆనాడు బలిదేవత సోనియామ్మ అన్న రేవంత్, ఈనాడు తెలంగాణ తల్లి అని, ఆమె పుట్టినరోజు తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించడం బిజెపి పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. రేవంత్ నీకు దమ్ముఉంటే సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని, మత రాజకీయాలతో ఓ వర్గం మెప్పు కోసం తెలంగాణ అమరుల ఆశయాలను, ఆకాంక్షలను ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టాలని చుస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఇందూర్ అర్బన్ లో పది శాతం ఓట్లు పెరిగాయని, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పిఠాన్ని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, స్థానిక కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



అక్షర విజేత సిద్దిపేట
గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా నల్లాలు ఏర్పాటుపై ఇంటింటి సర్వే, స్కూల్ యూనిఫాంలు తయారిలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ స్ట్రాంగ్ రూం నుండి గ్రూప్1 పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాలు, తిరిగి పరీక్షా కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో పోలీస్ ఎస్కార్ట్ భద్రత మధ్య తరలించాలని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, రిసెప్షన్ సెంటర్ లో టి.జి.పి.ఎస్.సి. అధికారులకు అందజేయాలని ఆదేశించారు. ప్రశ్నా పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ లను సన్నద్ధం చేయాలని, పరీక్ష కేంద్రం పరిసరాలల్లో 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రం సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సీఎస్ సూచించారు.వానాకాలం పంట సీజన్ ప్రారంభమవుతుందని, రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, పంపిణీలో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సీఎస్ సూచించారు.

రాబోయే 20 నుంచి 25 రోజుల వ్యవధిలో రైతులు విత్తనాల కొనుగోలు చేస్తారని, ఈ సమయంలో క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వ్యవసాయ శాఖ, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలి విత్తనాలు విక్రయించకుండా చూడాలని, రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లు రశీదు తీసుకోవాలని, సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని విస్తృతంగా ప్రచారం చేయాలని సీఎస్ సూచించారు. వానాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమయ్యే పచ్చి రొట్ట విత్తనాలు సైతం అందుబాటులో ఉంచాలని, వరి సన్న రకాల విత్తనాల స్టాక్ లు, పత్తి విత్తనాలను అధికంగా ఉంచాలని తెలిపారు.

రైతులకు అవసరమైన రకాల విత్తనాలు అందుబాటులో లేని పక్షంలో త్వరితగతిన సదరు విత్తనాల స్టాక్ మార్కెట్ లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వారిపై పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని సూచించారు. రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.ఈసారి అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధిక వర్షాలు, వరదలతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.త్రాగునీటి సరఫరాను జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని , ప్రతి ఇంటికి సరిపడా త్రాగునీరు సరఫరా అయ్యేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై సర్వే నిర్వహించి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా స్థితి గతుల పరిశీలించి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సమర్పించాలని సీఎస్ పేర్కొన్నారు.

సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని, దీనిని క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకానికి ప్రత్యామ్నాయంగా బట్ట సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సిఎస్ పేర్కొన్నారు. పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్స్ అందజేయాలని సీఎస్ ఆదేశించారు

ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పకడ్బందీగా గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లు నిర్వహించాలని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 897 పరీక్ష కేంద్రాల్లో 4 లక్షల 3 వేలకు పైగా అభ్యర్థులు ప్రిలిమ్స్ పరీక్ష రాయడం జరుగుతుందని, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు కొత్తగా సీనియర్ అధ్యాపకులను, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ ను రీజినల్ కోఆర్డినేటర్లుగా నియమిస్తున్నామని అన్నారు.అభ్యర్థుల బయోమెట్రిక్ పకడ్బందీగా తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లోకి వచ్చే సమయంలో అభ్యర్థులను తనిఖీ చేసేందుకు అవసరమైన మేర సిబ్బంది నియమించాలని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలన చేసి ఉదయం 9 గంటల నుండి పరీక్షా కేంద్రాల లోనికి ప్రవేశం కల్పించాలని, అభ్యర్థులు ఒరిజినల్ వ్యాలిడ్ ఫోటో ఐడి కార్డు, హాల్ టికెట్ లు చూపించి పరీక్షా కేంద్రంలోకి వెళ్లే విధంగా చూడాలని, పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదనీ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్, అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి మహేష్, ఎస్ఇ ఆర్ డబ్ల్యుఎస్ శ్రీనివాస చారి, డిపిఓ దేవకీదేవి, డిఆర్డిఓ జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNE HITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 ,